ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 543

ఉదయం

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

Telephone : 4343

సంపుటి 9 : సంచిక 6 | విజయవాడ, జులై 6, 1968 శనివారం | 6 పేజీలు : 12 పైసలు

చందా రేట్లు

	పోస్టు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
ఒక మాసానికి	3-75	5-00
మూడు మాసాలకు	11-25	15-00
ఆరు మాసాలకు	22-50	30-00
సంవత్సరానికి	45-00	60-00

సర్క్యులేషన్ మేనేజర్

ఆంధ్రజ్యోతి, బో.నెం. 384 విజయవాడ-1.



"తూర్పు పాక్ కుట్రకేసుతో మాకు సంబంధం లేదు"

ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న ఆరోపణగా పాకిస్తాన్‌కు ఇండియా స్పష్టీకరణ

ఇట్టి ప్రచారం ఉభయదేశాలమధ్య ఉద్రిక్తతను పెంచగలదని నిరసన

న్యూఢిల్లీ, జులై 5—

తూర్పు పాకిస్తాన్ కుట్ర కేసు అనబడే వ్యవహారంలో ఇండియాకు సంబంధం వున్నదని ఆరోపించడం పట్ల నేడు ఇండియా పాకిస్తాన్‌కు తీవ్ర నిరసన తెలిపింది.

కడచిన నెలలో ఈ కేసు ధోరణిలో విచారణ జరిగింది.

ఇండియా నిరసన పత్రాన్ని పాకిస్తాన్ హైకమిషన్ సజ్జాద్ హైదర్‌కు అందజేశారు.

కుట్ర కేసులో ఇండియాకు ఎట్టి సంబంధం లేదని పదేపదే స్పష్టపరచినప్పటికి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాకిస్తాన్ తప్పుడు ప్రచారానికి దిగుతున్నదని కూడా ఆ పత్రంలో వివరించడం జరిగింది. సాధక బాధకాలనుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పన్నిన ఎత్తుగడకూడా అని ఇండియా అభివర్ణించింది.

"తూర్పు పాకిస్తాన్ వేర్పాటుకు" విప్లవం తీసుకురావడానికి ఇండియా ఆయుధాలను మందుగుండు సామగ్రిని సప్లయి చేయగల పని హోటు యిచ్చిందని కోర్టులో పాకిస్తాన్ ప్రభుత్వం న్యాయవాది చేసిన ఆరోపణ పిచ్చి ఊహగ నిరసనపత్రంలో ఖండించారు.

ఇండియాపై పాకిస్తాన్ తప్పుడు ఆరోపణలను చేయబోదని ఆశిస్తున్నామని, అదే విధంగా భారతీయ ఉద్యోగులపై కూడా ఎట్టి నీచమైన ఆరోపణలు చేయబోరని భావిస్తున్నామని ఆ పత్రంలో వివరించడం జరిగింది.

ఇట్టి చర్యలు ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతను పెంచడానికి తోడ్పడగలవని తాష్కెంట్ ప్రకటనకు ఈ వైఖరి విరుద్ధమని ఆ పత్రంలో వివరించారు.

ఢిల్లీలో పాకిస్తాన్ కొత్త హైకమిషనర్ శ్రీ సజ్జాద్‌హైదర్ రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్‌కు తన నియామక పత్రాలను సమర్పిస్తున్నారు

గత తొమ్మిది మాసాలలో మూడు లక్షల ఎకరాల బంజరు భూమి పంపిణీ

—అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 5—

కడచిన తొమ్మిది మాసాలలోపు మూడు లక్షల ఎకరాల బంజరు భూములను పంపిణీ చేయడం జరిగినదని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు నేడు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు.

బంజరు భూముల పంపిణీపై జరిగిన చర్చకు అయన సమాధానమిస్తూ, బంజరు భూముల పంపిణీలో ఇది రికార్డు అని అన్నారు.

బంజరు భూముల పంపిణీపై గత సెప్టెంబర్ 22 వ తేదీన చర్చను తీసుకొన్నప్పుడు అనధికార తీర్మానంపై నేడు అసంతృప్తిగా చర్చ జరిగింది.

బంజరు భూముల పంపిణీ సందర్భంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు సలహాలు గైకొనవలసిందిగా తాహసీల్దారులకు ఆదేశాలు జారీచేసినట్టు మంత్రి తెలియజేశారు.

ఇంకా పదకొండు లక్షల ఎకరాల మేరకు బంజరు భూముల పంపిణీ జరగవలసి వున్నదని ఆయన అన్నారు.

ఇందులో చాలా సమస్యలు ఇమిడి వున్నవని ఆయన అన్నారు. చాలా భూమి చట్టవిరుద్ధంగా కొంతమంది అక్రమణలో కలదని, దాన్ని మరొకరికి అప్పగించే ముందు న్యాయశాస్త్రరీత్యా పెక్కు చర్యలు గైకొనవలసి వున్నదని శ్రీ రాజు అన్నారు.

భూమిలేని నిరుపేదలకు ఇప్పటికి 2,85,742 ఎకరాలు పంపిణీ చేసినట్టు ఆయన చెప్పారు.

బంజరు భూముల పంపిణీకి ప్రభుత్వం గత ఆగస్టులో ప్రత్యేక సిబ్బందిని నియమించినదని, దానివల్ల ప్రభుత్వానికి చాలా వ్యయప్రయాసలు తగ్గుతున్నదని ఆయన అన్నారు. ఇప్పుడు ఈ పనిని దూదూలు యంత్రాంగానికి అప్పగించాలని సంకల్పించినట్టు శ్రీ వి. బి. రాజు వెల్లడించారు.

(మిగతా 3 వ పేజీలో)

ఇట్టి ప్రచారం ఉభయదేశాలమధ్య ఉద్రిక్తతను పెంచగలదని నిరసన

ప్రజల నుంచి కేంద్రం ఋణం

135 కోట్ల మేరకు సేకరణకు నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 5— ప్రజల నుంచి 135 కోట్ల మేరకు ఋణం స్వీకరించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ఋణాన్ని 1975 లో తిరిగి చెల్లిస్తారు. దానిపై 4 1/4 శాతం వడ్డీ చెల్లిస్తారు.

ఈ ఋణాలను నగదు రూపంలోను, చెక్కుల రూపంలోను 1968 లో పూర్తి కాగల సెక్యూరిటీలను స్వీకరిస్తారు.

జులై 26 నుంచి జులై 29 వ తేదీ వరకు ఈ ఋణాలను స్వీకరిస్తారు. ఈ మొత్తం పూర్తిలయితే గడువు కంటే ముందుగానే ఎట్టి నోటీసు లేకుండా ఋణ సేకరణ నిబంధనలు చేయవచ్చు.

యు. పి. ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం

ఉద్రిక్త వాతావరణంలో జరిగే సూచన

లక్నో, జులై 5— నేడు జరిగే ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశంలో తీవ్ర గందరగోళం జరిగే సూచనలు కాన వస్తున్నాయి

పి. సి. సి. లో విభేదాలను రూపుమాపడం ఈ సమావేశం ముఖ్యలక్ష్యం. సమావేశానికి మొత్తం 700 మంది సభ్యులు హాజరు కావచ్చు.

వచ్చే మధ్యంతర ఎన్నికల దృష్ట్యా కాంగ్రెసుపార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేసుకునేందుకు గైకొనవలసిన చర్యలను గురించి నేటి సమావేశంలో పరిశీలించవలసి వుంది.

సహకార సంఘాల చట్టానికి సవరణలు

ప్రభుత్వం పరిశీలనలో కలదని అసెంబ్లీలో మంత్రి విజయభాస్కరరెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 5—

హైకోర్టు తీర్పును అనుసరించి కేంద్ర సహకార బ్యాంకులకు ఎన్నికల అధికారులను నియమించే అధికారాన్ని సహకార సంఘాల రిజిస్ట్రారుకు ఇచ్చే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ మేరకు సహకార సంఘాల చట్టాన్ని సవరించే విషయాన్ని గురించి కూడా అది ఆలోచిస్తున్నది.

నేడు అసెంబ్లీలో శ్రీ పి. సత్యనారాయణరాజు ప్రశ్నకు జవాబుగా సహకార శాఖ మంత్రి శ్రీ కె. వి. జయభాస్కరరెడ్డి ఈ విషయాన్ని వెల్లడించారు.

హైకోర్టు తీర్పు ఫలితంగా పి. బ్యాంకులలోను పదకొండు బ్యాంకుల పాలకవర్గాల ఎన్నికలు నిలుపుచేయబడతవో, లేక పాత కమిటీలు కొనసాగతవో జరిగిందని ఆయన పేర్కొన్నారు.

రైతులు పాత బకాయిలను చెల్లించినప్పటికీ, కేంద్ర బ్యాంకులు ఋణాలివ్వడం లేదని శ్రీయుతులు రామచంద్రారెడ్డి, స్వర్ణ వేణుగోపాల్ ఫిర్యాదుచేశారు.

పరిష్కరించవలసిన సంఘటనలను తన దృష్టికి తీసుకువస్తే పరిశీలించగలనని మంత్రి వాగ్దానంచేశారు.

రైతులు తమ బాకీలను ఆయా బ్యాంకుల అధ్యక్ష, కార్యదర్శుల ద్వారా కాక నేరుగా బ్యాంకులకు చెల్లించే ఏర్పాటు చేయాలని జనసంఘం సభ్యుడు శ్రీ సి. జంగారెడ్డి సూచించారు. ఈ సూచన పరిశీలనకు మంత్రి అంగీకరించారు.

శ్రీ సి. బి. కె. రావు ప్రశ్నకు వ్యవసాయ మంత్రి శ్రీ పి. లియ్యారెడ్డి సమాధానమిస్తూ, వత్తి, వేరుసెనగ వగైరా పండించే నందుకు వివిధ జిల్లాలలో రైతులకు యిచ్చిన సబ్సిడీల వివరాలను తెలియచేశారు. ఈ యేడాది వేరుసెనగకు మంచి ధర రాగలదన్న ఆశాభావాన్ని అయన వ్యక్తంచేశారు.

ఈ యేడాది ఆహారోత్పత్తి ఉద్యమం కింద కల్పించవలసిన సదుపాయాలను గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మరొక ప్రశ్నకు జవాబుగా అయన చెప్పారు.

తెలుగు భాషా, సాహిత్య చరిత్రను సాహిత్యఅకాడెమీ ప్రచురించగలదని శ్రీ ఎ. హనుమంతరావు ప్రశ్నకు జవాబుగా విద్యా మంత్రి చెప్పారు.

థాయ్ - మలేసియాల ఒప్పందం

గెరిల్లాల ప్రతిఘటనకు

కౌలాలంపూర్, జులై 5— గెరిల్లాలను ఎదుర్కొనడానికి మలేసియా, థాయ్‌లాండ్ దేశాలు తమ తమ సైన్యాలు ఉభయులు సరిహద్దులను ఒకరికొకరు దాటడానికి నిర్ణయం అంగీకరించినట్టు ప్రకటించారు.

మాజీ మహారాజాల ప్రత్యేక సౌకర్యాలు

కేంద్ర హోమ్‌శాఖ విశదీకరణ

న్యూఢిల్లీ, జులై 5— సివిల్ దావాల విషయంలోను, క్రిమినల్ ప్రాసిక్యూషన్ల విషయంలోను మాజీ సంస్థానాధీశులకు గల ప్రత్యేక రక్షణలు ఇక ముందు కూడా కొనసాగగలవని కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖవారు నేడు మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించిన ఒక నివేదికలో పేర్కొన్నారు సంస్థానాధీశులుగా వారు చేసిన తప్పులపై దావాలు వదలుకుంటా రక్షణ కల్పించాలని ఈ నివేదికలో పేర్కొనబడింది.

చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి వేరే బ్యాంకి

ఏర్పాటు చేయాలని రాష్ట్రాల సూచన

న్యూఢిల్లీ, జులై 5—

చిన్నతరహా పరిశ్రమలకు కేంద్ర ఆర్థిక సహాయసంస్థగా పారిశ్రామికాభివృద్ధి బ్యాంకిని ఒక దానిని నెలకొల్పాలని చిన్నతరహా పరిశ్రమల సమన్వయ సంఘం సమావేశంలో నేడు ఇక్కడ వివిధ రాష్ట్రాల ప్రతినిధులు కోరారు.

కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పంజాబ్, హర్యానాల ముఖ్యమంత్రులు, ఇతర రాష్ట్రాల పరిశ్రమల మంత్రులు హాజరయ్యారు.

చిన్నతరహా, గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడి సొమ్ము లోపంగా వున్న సరం కలదని కూడా వారు నొప్పారు.

మరి కొన్ని విషయాలు కూడా ఈ సమావేశంలో రాష్ట్రాలు చేసిన ముఖ్యమైన ఫిర్యాదులలో ఒకటి.

మిడి వస్తువుల సప్లయి పరిస్థితి కూడా సంతృప్తికరంగా లేదని, మిడి వస్తువుల కేటాయింపుకు సంబంధించిన యంత్రాంగాన్ని హర్తిగా మార్చు చేయవలసిన అవసరం కలదని కూడా వారు నొప్పారు.

లోకంతీరు

"పార్లమెంటు మెంబర్లకి ఉచితంగా టెలివిజన్ సెట్లు ఇస్తార్ట. అసెంబ్లీకి పట్టండి, పార్లమెంటుకి సుంచోండి అని అప్పుడు ఎంత చెప్పినా విన్నారా?"

ఈ స్వదేశమండలి తొకటుం
ఏ మీయనివల్లా కాదు
ఈనెల 12 వ తేదీ
అన్ని పట్టణముల లోకి
వస్తువులను చేరవైతే
వచ్చి తీసుకోండి!



సుసంపన్న విక్టరీ
భళిమెనగాడు
దర్శకత్వం: జి. విశ్వనాథ్ సంగీతం: విజయ భాస్కర్
నిర్మాత: లక్ష్మీదేవి

సర్కార్స్ సెంట్రల్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం వోటర్లకు

విజ్ఞప్తి

మిత్రులారా!

సర్కార్స్ సెంట్రల్ గ్రాడ్యుయేట్స్ నియోజకవర్గం (తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు) నుంచి నేను ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పోటీ చేస్తున్నాను. మార్చి 1 వ తేదీన మీకు లిఖితపూర్వకంగా విజ్ఞప్తి చేసిన తరువాత మీలో చాలా మందిని స్వయంగా కలుసుకుని, అమూల్యమైన మీ లోట్పాటును అర్థించాను. మీ సహకారానికి కృతజ్ఞుణ్ణి.

మీలో చాలామందిని కలుసుకున్నాననే సంతృప్తి నాకు వున్నప్పటికీ, నేను ఎంత ప్రయత్నించినా మీలో కొందరిని కలుసుకోలేకపోయాను. జులై 7 వ తేదీ ఆదివారంనాడు జరిగే పోలింగులో దయతో మీ మొదటి వోటును యివ్వడం ద్వారా, లేదా హెచ్చు "ప్రిఫరెన్షియల్ వోటు"ను యివ్వడం ద్వారా నా అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా మీ అందరిని మరొక సారి అర్థిస్తున్నాను.

ఈ నియోజకవర్గం వోటర్ల ప్రయోజనాలను పరిరక్షించడానికి, మీ విశ్వాసానికి పాత్రుడనని నిరూపించుకొనడానికి నా శక్తి వంచన లేకుండా పాటుపడగలనని మీకు హామీ నిస్తున్నాను

రపిలేశ్వరపురం, తూర్పుగోదావరి జిల్లా, 4-7-'68.

భవదీయుడు,
ఎస్.బి.పి.పట్టాభిరామారావు

మంచి పొగాకుతో మంచి సిగరెట్టు

పనామా
ఒక మంచి సిగరెట్టు

నిపుణులచే శ్రేష్ఠమైన మంచి సువాసనగల శ్రేష్ఠ పర్షియా పొగాకులను ఏరి చేయబడినది. అది మీ పనామా. అనుభవించి, ఇతరులకు ఇప్పుడుహా తగినది.



గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ

GT(P)-671 Taj Graphics Advertising

ఆంధ్ర యూనివర్శిటీ
బి. ఇ. డిగ్రీ ఫలితాలు
4 వ పేజీలో

1968 జులై 6 శనివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ ఏకాదశి
ఏకాదశి : రా॥ 10_06 విశాఖ : రా॥ 10_16
వర్జ్యం : ఉ॥ 5_57 నుంచి 7.25 వరకు
" రా॥ 1_52 " 3_18 "

* * *

1968 జులై 7 ఆదివారం
శ్రీ కీలకనామ సంవత్సర
ఆషాఢ శుద్ధ ద్వాదశి
ద్వాదశి : సా॥ 6_54 అనూరాధ : రా॥ 7_54
వర్జ్యం : రా॥ 12_54 నుంచి 2_20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

మధ్యప్రదేశ్ రాజకీయాలు

ఒక రోజున సంక్షోభం, మరొకరోజున సర్దుబాటు- ఈ రీతిగా మధ్య ప్రదేశ్ రాజకీయాలు నడుస్తున్నాయి ఈ విషయంలో అది ఇంతకుముందు కొన్ని రాష్ట్రాలలో మిశ్రమ ప్రభుత్వాల అడుగు జాడలనే అనుసరిస్తున్నది.

కచ్ సత్యాగ్రహంలో పాల్గొనడానికి గాను కొన్నాళ్ళ క్రిందట ఏడుగురు జనసంఘం మంత్రులు మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్ ప్రభుత్వంనుంచి రాజీనామా చేశారు కాని, అసలు కారణం ఇదికాదు. ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్‌కు, జనసంఘ మంత్రులకు దైనందిన పరిపాలనకు సంబంధించిన అభిప్రాయ భేదాలు వచ్చాయి వాటిని పురస్కరించుకునే జనసంఘం మంత్రులు అప్పటిలో రాజీనామా చేశారు.

మరి, ఆ విభేదాలు ఏవిధంగా సర్దుమణిగాయో తెలియదు. లేక, అవి అలాగే వున్నాయో మొత్తంపై జనసంఘ మంత్రులు ఏడుగురు తిరిగి మంత్రివర్గంలో చేరారు.

వీరు చేరినందుకు సంతోషించడానికి వీలు లేకుండా ఎస్. ఎస్. పి మంత్రు లిద్దరు రాజీనామా ఇచ్చారు. భూమి శిస్తును రద్దు చేయడానికి, ముఖ్యమంత్రి విరాకరించడం దీనికి కారణం. సరిగా ఉత్తరప్రదేశ్‌లో కొంతకాలం క్రిందట శ్రీ చరణ్‌సింగ్‌ను వొత్తిడి పెట్టినట్టే మధ్యప్రదేశ్‌లో శ్రీ జి ఎన్. సింగ్‌ను భూమి శిస్తు రద్దు విషయమై ఎస్. ఎస్. పి. వొత్తిడి పెడుతున్నది. అయితే శ్రీ చరణ్‌సింగ్ వలెనే శ్రీ జి. ఎన్. సింగ్ కూడా ఎస్. ఎస్. పి. వొత్తిడిని తిరస్కరించారు. దీనితో ఆ పార్టీకి చెందిన ఇద్దరు మంత్రులు రాజీనామా ఇచ్చారు.

వారు రాజీనామా ఇచ్చినప్పటికి విధాయక్‌దళ్‌లోనే వుండడానికి ఎస్. ఎస్. పి. అంగీకరించింది కనుక శ్రీ జి. ఎన్. సింగ్ మంత్రి వర్గానికి తక్షణ ప్రమాదం ఏమీ లేదు. కాని, ఎస్. ఎస్. పి. వొత్తిడి మాత్రం ఆయనమీద కొనసాగుతూనే వుంటుంది.

అసలు కొద్దిరోజుల క్రిందట ముఖ్యమంత్రే స్వయంగా రాజీనామా చేయడానికి నిశ్చయించుకునారు అనారోగ్యం దీనికి కారణమని ఆయన పైకి చెప్పినప్పటికి, దళ్ నాయకురాలు గ్వాలియర్ రాజమాతతో ఆయనకు వచ్చిన అభిప్రాయ భేదాలే అసలు కారణమని వేరే చెప్పనక్కరలేదు. ఆరోజులలో ఆయన చికిత్స పేరుతో ఢిల్లీ వెళ్ళడం, కాంగ్రెసు అగ్రనాయకులను కలుసుకొని చర్చలు చరపడం మొదలైనవాటివల్ల ఆయన తన మాజీ కాంగ్రెసు అనుచరులను వెంటపెట్టుకుని తిరిగి కాంగ్రెసులో చేరడానికి ఆలోచిస్తున్నట్టు కూడా వదంతులు వినవచ్చాయి.

వీటిని ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్ సింగ్, ఆయన అనుయాయులు కూడా ఖండించారు. అయితే, మొన్న భోపాల్‌లో జరిగిన మాజీ కాంగ్రెసు వాదుల పార్టీ సమావేశంలో తిరిగి కాంగ్రెసులోచేరే విషయం చర్చకు వచ్చిందట. అంటే అటువంటి ఆలోచన ఇదివరకు వారికి వుండి వుండాలి. ప్రస్తుతానికి కాంగ్రెసులో చేరరాదని వారు నిర్ణయించారు. దీన్ని బట్టి తమకు తగిన సదుపాయాలు కల్పిస్తే కాంగ్రెసులో చేరడానికి వారు సిద్ధమేనని ఊహించవచ్చు ప్రదేశ్ కాంగ్రెసుకు ఇందుకు అభ్యంతరం లేకపోవచ్చు కాని, కేంద్రనాయకత్వం దీన్ని అనుమతిస్తుందా అన్నది సందేహం.

ఒకసారి కాంగ్రెసునుంచి వెళ్ళిపోయిన వారిని తిరిగి పార్టీలోనికి అనుమతించడం జరిగితే అది ఒక దుస్సంప్రదాయాన్ని ప్రోత్సహించినట్టు కాగలదు, హరియానాలో కాంగ్రెసు మధ్యంతరపు ఎన్నికల సందర్భంలో ఒక దృఢ విధానాన్ని అనుసరించి, దానికి తగిన సత్ఫలితాలను పొందింది. అదే పద్ధతిని ఇతర రాష్ట్రాలలో కూడా అవలంబించడం శ్రేయస్కరం. కేవలం మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతంవున్న ప్రభుత్వాన్ని పడగొట్టడానికై మాజీ కాంగ్రెసువాదులను తిరిగి ఆకర్షించడం వంటి అవినీతికరమైన ఎత్తుగడలు కాంగ్రెసువంటి సంస్థకు తగవు.

మధ్యప్రదేశ్ దళ్ ప్రభుత్వం తన ఆంతరంగిక విభేదాలవల్ల తానే పడిపోతే సరే. అప్పుడు తిరిగి ఎన్నికలు జరిపించడమే అన్ని విధాలా యుక్తం. అలాకాక తిరిగి ప్రభుత్వాన్ని చేపట్టాలనే యోచనతో కాంగ్రెసు వ్యవహరిస్తే దాని ప్రతిష్ఠ మరింత సన్నగిలక తప్పదు.

హిందూ మహా సముద్రం

బ్రిటన్ 1970 నుంచి సూయజ్ తూర్పున గల తన స్థావరాలన్నిటిని ఉపసంహరించుకోబోతున్నది. దీనివల్ల ఆఫ్రికా, ఆస్ట్రేలియాల మధ్య ప్రపంచంలో సైనికంగా ఖాళీ ఏర్పడుతుంది.

ఇంతవరకు ఈ ప్రాంతమంతా బ్రిటిష్ నౌకా దళానికి అందుబాటులో వుంటూ వచ్చింది. అంటే ఈ ప్రాంతంలో దాని ప్రభావం కొంత పరోక్షంగాను, కొంత ప్రత్యక్షంగాను వున్నది.

కాని, ఈ నౌకా స్థావరాలను కొనసాగించడం బ్రిటన్‌కు తలకు మించిన పని అయింది. ద్వితీయ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక మహా సామ్రాజ్యంగా తన మాటను చెల్లించుకునే శక్తి దానికి తగ్గిపోయింది. వలస లన్నిటిని ఒకటొకటిగా తగ్గించుకొనడానికి ఇదే కారణం.

వలసలు పోవడంతో సామ్రాజ్య రక్షణ కోసం ఇదివరలో అది ఏర్పాటు చేసుకున్న మిగిలిన హంగులు కూడా అనవసరమని తేలింది. వాటిని కొనసాగించడం ఎంతో ఖర్చుతో కూడిన పని. అందుచేత వాటిని కూడా తొలగించుకోవాలని బ్రిటన్ నిశ్చయించింది.

అయితే, బ్రిటన్ హిందూ మహా సముద్ర స్థావరాలనుంచి వైదొలగితే ఏర్పడే ఖాళీ ఏమవుతుంది ? ఆ ఖాళీలోనికి రష్యా ప్రవేశిస్తుందేమోనన్న భయం అమెరికా, బ్రిటన్‌లకు వున్నది. తన నౌకాశక్తితో రష్యా ఆ పనిచేసినా చేయగలదు కాని, చేస్తుందా అన్నదే సందేహం.

రష్యా హిందూ మహా సముద్రంలో తిష్ఠ వేసినా వేయక పోయినా, ఆ సాకుతో తామే ముందుగా ప్రవేశించడానికి అమెరికా, బ్రిటన్‌లు కొంత కాలంగా ఆలోచిస్తున్నట్టు కనబడుతుంది. ఉభయ దేశాలు కలిసి కొన్ని చిన్న, నిర్జన ద్వీపాలలో స్థావరాలను ఏర్పాటు చేసుకొనడానికి ఆలోచించాయి కాని, ఆ తర్వాత బ్రిటన్ ఇందుకు కూడా శక్తి చాలక వెనుకకు తగ్గింది.

ఇప్పుడు అమెరికా తనంతట తానే స్వయంగా స్థావరాల ఏర్పాటును గురించి ఆలోచిస్తున్నట్టు వార్తలు తెలుపుతున్నాయి. అటువంటి ఆలోచన లేవీ తనకు లేవని అమెరికా అంటున్నది కాని, దాని చర్యలు కొన్ని ఈ వార్తలను విశ్వసనీయం చేస్తున్నాయి.

అమెరికా ఇటీవల కొన్ని దీవులను సర్వే చేసింది మరి కొన్నిటిని సర్వే చేయబోతున్నదట. అవాంతర పరిస్థితులలో ఉపయోగించుకొనడానికి వీలుగా వాటిని సర్వే చేయడం జరుగుతున్నది గాని, స్థావర నిర్మాణానికై కాదని అమెరికన్ అధికారులు చెబుతున్నారు. ఏమైనా ఇది అనుమానించదగు వ్యవహారమే.

ఒకప్పుడు యూరపియన్ దేశాలకు వలసలుండేవి కనుక వాటి రక్షణకోసం ప్రపంచంలో వేర్వేరుచోట్ల వాటి స్థావరాలుండేవి ఇప్పుడు వలసలు పోయినా, తమకు సంబంధంలేని దూర ప్రదేశాలలో స్థావరాలను నెలకొల్పుకోవలసిన అవసరమున్నదా? ఆయా ప్రాంతాలపై పరోక్షంగా తమ ప్రభావాన్ని చెలాయించాలన్న తాపత్రయమే ఇందుకు కారణమన్న అనుమానం కలగడంలేదా?

ఇటీవల భారత ప్రధాని ఇందిరా గాంధి ఆగ్నేయాసియా పర్యటన సందర్భంలో ఈ విషయంపై ఇండియా వైఖరిని సుస్పష్టం చేశారు. బ్రిటన్ ఉపసంహరణవల్ల ఏర్పడే ఖాళీలో మరే ఇతర అగ్రరాజ్యాన్ని అనుమతించరాదని, అది అపాయకరమని ఆమె విశదం చేశారు. ఆగ్నేయాసియా దేశాలు తమ రక్షణకు ఒకదానితో ఒకటి ఏర్పాట్లు చేసుకోవచ్చు; తమ రక్షణ బాధ్యతను ఇతరుల కప్పగించడం వల్ల వాటి స్వాతంత్ర్యం భంగపడుతుంది.

ఇందువల్ల ఈ ప్రాంతంలోని దేశాలు ప్రచ్ఛన్న యుద్ధం పరిధిలోకి వెళ్ళడం జరుగుతుంది. చైనాను కూడా అనవసరంగా కవ్వించినట్టు అవుతుంది. ఇన్ని చిక్కులుండడం వల్లనే ఐక్య రాజ్య సమితి వలస వ్యతిరేక ప్రత్యేక సంఘం మొన్న హిందూ మహా సముద్ర ద్వీపమైన వెషెల్స్‌లో సైనిక స్థావరాలను నెలకొల్పరాదని బ్రిటన్‌కు విజ్ఞప్తి చేయడం గమనార్హం.

పార్లమెంటు అధికారాలు తిరుగులేనివా ? - 1

శ్రీ

కోకా సుబ్బారావు

(సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్)

దేశంలో అత్యయిక స్థితి తొలగిపోయినా, మన ప్రాథమికస్వత్వాలు, స్వేచ్ఛా పరిరక్షణకు జరుగుతున్న పోరాటం సగంమాత్రమే పూర్తి అయింది. మన రాజ్యాంగం అనుల్లంఘనీయత్వాన్ని కాపాడడానికి మనమింకా కృషిచేయవలసిన అవశ్యకత వున్నది.

మన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛల పరిరక్షణకు బలీయమైన సాధనం రాజ్యాంగాన్ని సవరించే అధికారమే. కాని గత కొన్ని సంవత్సరాలలో ఈ అధికారం రాజ్యాంగ రక్షణకు కాక దాన్ని నాశనం చేయడానికి వినియోగించబడడం మనకు తెలుసు.

రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించడం ద్వారా ప్రజల స్వాతంత్ర్యాలు కొన్ని భంగించడానికి ఈ అధికారం పుపయోగించబడిందే కాని, వాటిని పెంపొందించడానికి కాదు. ప్రభుత్వానికి వ్యాపారంలో గుత్తాధిపత్యం యిస్తూ శాసనం చేయబడితే, ఒక పౌరుడు ఆ వ్యాపారం చేయడానికి స్వేచ్ఛలేదు. రాజ్యాంగంలో నిర్వచించబడిన ఎస్టేట్ అయితే, దాని యజమానికి దానిపై హక్కు పుండదుకూడా. నష్టపరిహార మిచ్చి, ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకోవచ్చు. పోతే, మేనేజింగ్ ఏజంట్ల హక్కులను, మైనింగ్, ఆయిల్స్‌కు, సంబంధించిన ఒప్పందాల పరమైన హక్కులను నష్టపరిహారం లేకుండా రద్దుచేయవచ్చు.

కాగా, రాజ్యాంగంలోని 19 వ సూత్రం కింద మనకుగల ఏడు స్వాతంత్ర్యాలు ఇన్ని సంవత్సరాలుగా మనకు అనుభవంలోకి రావడం లేదు. వాస్తవానికి మనకు వ్యక్తి స్వేచ్ఛ, ఆస్తి హక్కు లేకుండాపోయాయి. పార్లమెంటరీ వ్యవస్థలో కార్యనిర్వాహకాధికారులకు వ్యతిరేకంగా బలీయమైన ప్రతిపక్షం,విజ్ఞానయుతమైన ప్రజాభిప్రాయం లేనిదే స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు ఎలాంటి విలువ లేదు.

సుప్రీం కోర్టు తీర్పు

రాజ్యాంగాన్ని సవరించేహక్కు పార్లమెంటుకు యివ్వబడింది, అంతే కాని, దాన్ని నాశనం చేసే హక్కు కాని, అధికారంలో వున్న ఒక పార్టీ అదర్శాలను దానిలో చొప్పించడానికి కాని ఎవ్వరికీ హక్కులేదు.ఇటీవల శ్రీ గోరఖ్‌నాథ్ పంజాబ్‌ప్రభుత్వంపై వేసిన దావాలో సుప్రీంకోర్టు తీర్పుచెబుతూ రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించడం ద్వారా ప్రాథమిక స్వత్వాలను సంచుచితం చేసే హక్కు పార్లమెంటుకు లేదని స్పష్ట చేసింది.

ఈ సందర్భంలో న్యాయ వేత్తలు, న్యాయవాదులు, రాజకీయ వేత్తలు, శాసన సభ్యుల విమర్శలను కూడా సుప్రీం కోర్టు తన తీర్పులో ఆహ్వానించింది. ఈతీర్పుపై వచ్చిన విమర్శలకు సంగ్రహంగా జవాబు చెప్పడానికి నేను ప్రయత్నిస్తాను.

పార్లమెంటు అధికారం తిరుగులేనిదని, అది రాజ్యాంగంలోని ప్రతిభాగాన్ని సవరించవచ్చునని చెబుతున్నారు, ఈ అభిప్రాయంతప్పు. పార్లమెంటు అధికారం తిరుగులేనిదికాదు, రాజ్యాంగమే తిరుగులేనిది. కేంద్రం, రాష్ట్రాలు తమకు కేటాయించబడిన రంగాలలో అధికారాలు చెలాయించే ఒక విధమైన ఫెడరల్ ప్రభుత్వ స్వరూపాన్ని రాజ్యాంగం నిర్దేశించింది. అధికార నిర్వహణ సవ్యంగా జరగడానికి అది అదుపులను కూడా విధించింది. అధికారాన్ని అది మూడు విధాలుగా విభజించింది. శాసనసభ, కార్యనిర్వాహకాధికారులు, న్యాయ నిర్వహణాధికారులు, వారి అధికారాలు, బాధ్యతలకు మధ్య స్పష్టంగా హద్దులను నిర్దేశించింది కూడా, శాసనసభ శాసనాలు చేస్తుంది. వాటిని కార్యనిర్వాహణాధికారులు అమలుజరుపుతారు. కేంద్రం రాష్ట్రాల మధ్య, ప్రభుత్వానికి, పౌరులకు మధ్య, పౌరులకు మధ్య వచ్చే వివాదాలను న్యాయ నిర్వహణాధికారులు పరిష్కరిస్తారు.

బ్రిటిష్ పార్లమెంట్‌తో పోలిక

కాగా, తనకు కేటాయించబడిన రంగంలో పార్లమెంటుకు సంపూర్ణాధికారం కలదన్న మాట నిజమే అయినా, పార్లమెంటు అధికారం తిరుగు లేనిదని చెప్పడం సరికాదు. అందువల్ల, రాజ్యాంగం సృష్టించిన ఇతర సంస్థల వలనే పార్లమెంటు కూడా దాని కింద పని చేయవలసి వుంటుంది. రాజ్యాంగంలో నిర్దేశించిబడిన పరిమితులను అది అతిగమించరాదు, ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుంటే మన పార్లమెంటును బ్రిటిష్ పార్లమెంటుతో పోల్చడంజరగదు. బ్రిటిష్ పార్లమెంటు అధికారం తిరుగులేనిది. ఇండియాకు వలె దానికి లిఖితపూర్వకమైన రాజ్యాంగంలేదు. ఇంగ్లండ్‌లో వున్నది "యూనిటరీ" పద్ధతి ప్రభుత్వం. ఆ పార్లమెంటు ఏ చట్టాన్నైనా అయినా చేయగలదు ; దాన్ని రద్దు చేయగలదుకూడా. డిలోమ్ "మన పార్లమెంటు స్త్రీని పురుషుడుగాను, పురుషుని స్త్రీ గాను చేయడం మినహా ఏదైనా చేయగల"దని అన్నాడు.

కావాలనుకుంటే బ్రిటిష్ పార్లమెంటు ప్రాథమిక స్వత్వాలను కుంచించవచ్చు గాని, అక్కడి లిబరల్ సంప్రదాయాలు, బలీయంగా వుండే రెండు పక్షాల పార్లమెంటరీ వ్యవస్థ అలాంటి చర్య అడుపుగా పుపయోగపడతాయి. ఏదైనా పార్టీ అక్కడ ప్రజల ప్రాథమిక స్వత్వాలను కుంచించడానికి యత్నిస్తే, తరువాత జనరల్ ఎన్నికలలో దాని పతనం తప్పదని ఇటీవల ఒక ప్రముఖ బ్రిటిష్ న్యాయమూర్తి అన్నాడు. అక్కడ ప్రజాభిప్రాయం ఎంత బలీయంగా వున్నదంటే, ప్రాథమిక స్వత్వాలను లిఖితపూర్వకంగా పొందుపరచవలసిన అవశ్యకత అక్కడ కలగలేదు. కాబట్టి, ఇండియాలో పార్లమెంటు ఏదైనా చేయగలదన్న వాదంలో వసలేదు. పైగా,అలా అనడం రాజ్యాంగ బద్ధమైన ప్రజాస్వామ్యం కానేరదు కూడా. (సశేషం)

వ్యవసాయాభివృద్ధికి బ్యాంకుల దోహదం

చతుర్థ ప్రణాళికలో పరపతి సౌకర్యాలు మరింతగా పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, జులై 5—

సహకార భూమి అభివృద్ధి బ్యాంకుల డిబెంచర్స్ కార్యక్రమాలకు 18 కోట్ల రూపాయలు అందజేయడం ద్వారా దేశంలోని వాణిజ్యపు బ్యాంకులు 1967_68 సంవత్సరంలో వ్యవసాయ ఋణాల కల్పన విషయంలో ప్రముఖపాత్ర వహించినవి.

ఇదే సంవత్సరంలో సహకార బ్యాంకులు దీర్ఘ కాలిక వ్యవసాయ ఋణాలక్రింద ఇచ్చిన మొత్తం 78 కోట్ల రూపాయలు. అయిదునుంచి 15 సంవత్సరాల కాల వ్యవధిలో సహకార భూమి తనఖా బ్యాంకులు దీర్ఘ కాలిక పరపతిని కలిగిస్తున్నవి.

భూమి అభివృద్ధి, మైనర్ ఇరిగేషన్, ట్రాక్టర్లు కొనుగోలు, అయిల్ ఇంజన్లు, ఇతర వ్యవసాయ పరికరాల కొనుగోలుకు ఈ ఋణాన్ని ఉద్దేశిస్తారు.

మధ్యరకం, స్వల్పకాలిక వ్యవసాయ ఋణాలకింద ఈ కాలంలో సహకార సంస్థలు కూడా 400 కోట్ల రూపాయలు ఇచ్చినవి.

ప్రస్తుత సంవత్సరంలో సహకార బ్యాంకుల ద్వారా 690 కోట్ల మేరకు వ్యావసాయిక ఋణాలను పంపిణీచేస్తారు, దీనిలో 590 కోట్ల రూపాయలు మధ్యతరహా, స్వల్పకాలిక ఋణంగాను మిగిలినది దీర్ఘ కాలిక ఋణంగాను వుంటుంది.

చతుర్థ ప్రణాళికలో సహకార బ్యాంకుల ద్వారా ఇచ్చే దీర్ఘకాలిక ఋణం 778 కోట్లు వుండగలదని అంచనా. ఇందుకు సహకార భూమి అభివృద్ధి బ్యాంకులు డిబెంచర్స్ ద్వారా నిధులను సేకరిస్తవి.

ఈ డిబెంచర్లను రిజర్వు బ్యాంకి, జీవిత భీమా సంస్థ, స్టేట్ బ్యాంకి, వాణిజ్యపు బ్యాంకులు ఇస్తాయి. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు 200 కోట్ల రూపాయలు ఇస్తాయి. కాగా వాణిజ్యపు బ్యాంకులు డిబెంచర్ల కార్యక్రమం కింద 175 కోట్లు ఇవ్వగలవు.

ఉత్తర వియత్నాంకు రష్యా సహాయంపై ఒప్పందం

మాస్కో, జులై 5— ఉత్తర వియత్నాంకు సైనిక ఆర్థిక సహాయం అందజేయడానికి దోహదం చేసే ఒక ఒప్పందంపై రష్యా సంతకంచేసినట్టు విన్న ఇక్కడ ప్రకటించబడింది.

మధ్యప్రదేశ్ రాజకీయ అనిశ్చిత పరిస్థితి

రాజమాత హెచ్చరిక

భోపాల్, జూన్ 5—

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్. సింగ్ రాజీనామా సమర్పణ విషయమై రాష్ట్రంలో రాజకీయ అనిశ్చిత పరిస్థితి ఇక ఏమాత్రం కొనసాగరాదని ప్రస్తుతం అధికారంలోవున్న సంయుక్త విధాయక్‌దళ్ నాయకురాలు రాజమాత విజయరాజె సింధియా నేడు అన్నారు.

లోక్ సేవక్ దళ్ అత్యవసర సమావేశం మూడు గంటలపాటు జరిగిన అనంతరం ఆమె విలేకరులతో ఆ మాట అన్నారు.

మధ్యప్రదేశ్ రాజకీయ సమస్య అంతా రెండు లేక మూడు రోజులలోగా పరిష్కారం కావాలని, ఎవరో ఒక వ్యక్తి కోసం మూడుకోట్ల ప్రజల జీవితాలతో ఆటలాడుకోవడం మహాఘోరమని ఆమె తీవ్రంగా హెచ్చరించారు.

ఇప్పటి ప్రతిష్టంభనను తొలగించకపోతే బాధ్యతల నిర్వహణ పట్ల ఉపేక్ష చేసినట్టు కాగలదని, పరిస్థితి సత్వర పరిష్కారం కోరుతున్నదని ఆమె ఉద్ఘాటించారు.

ముఖ్యమంత్రి ఆరోగ్య కారణాలపై పదవిని నుంచి విరమించుకోనున్నారన్న వార్తను కాంగ్రెసు పార్టీనుంచి విడివడిన వారు తిరిగి కాంగ్రెసులోనే చేరుతున్నారన్న వార్తను ఈ సమావేశంలో చర్చించినట్టు తెలుస్తున్నది.

కాంగ్రెసు తిరిగుబాటుదారులు నిన్న తమంతట తామే జరుపుకున్న సమావేశంలో ముఖ్యమంత్రిని రాజీనామా చేయవద్దని కోరారు. ముఖ్యమంత్రి శ్రీ సింగ్ రక్షపోటు తీవ్రంగా వున్నా ఆ సమావేశానికి హాజరైనారు.

చెక్ నాయకులపై అజ్ఞాత విమానాలద్వారా కరపత్రాలు

ప్రాగ్, జులై 5— చెకోస్లొవాకియాలోని కొత్త అభ్యుదయ ఉద్యమం నాయకులను విమర్శిస్తూ ఇటీవల కొన్ని రహస్య విమానాలు కరపత్రాలను వెదజల్లుతున్నాయి. ఈ కరపత్రాల ప్రచారం ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆందోళనను రేకెత్తించింది, నిన్నటి సాయంత్రం వరకు ఈ విమానాలు ఎక్కడి నుంచి వస్తున్నవో తెలియలేదు.

ఈ వ్యవహారాన్ని గురించి ఒక పార్లమెంటరీ కమిటీచే దర్యాప్తు చేయించాలని కూడా ఒక చెక్ పత్రిక వ్రాసింది. నిన్న ఈ కరపత్రాలు ప్రాగ్ పరిసరాలలో విపరీతంగా కనిపించాయి.

ఈ కరపత్రాలలో అభ్యుదయోద్యమ నాయకులను సాహసికులుగా అభివర్ణించడం జరిగింది. చెకోస్లొవాకియాలో పెట్టబడిదారీ విధానం పునరుద్ధరించబడిగలదన్న ఆశతో మాజీ భూస్వాములు చెకోస్లొవాకియాకు తిరిగి వస్తున్నారని ఈ కరపత్రాలలో ఆరోపించబడింది.

మావోను పట్టి పీడిస్తున్న సామ్రాజ్య విస్తరణ కాంక్ష

రష్యన్ పత్రిక "న్యూటైమ్స్"లో నిశిత విమర్శ

మాస్కో, జులై 5—

భూటాన్, సిక్కిం, అస్సాం, అండమాన్‌దీవులను చైనీస్ భూభాగంగా పరిగణించడానికి చైనా చేస్తున్న యత్నాలను సోవియెట్ రాజకీయ పత్రిక "న్యూటైమ్స్" విమర్శించింది.

చైనా ప్రయత్నాలు చరిత్రకు విరుద్ధంగా విస్తరణ కాంక్షకు నిదర్శనాలుగా వున్నాయని సోవియెట్ పత్రిక వ్రాసింది.

"పీకింగ్ ప్రభుత్వం తన సరిహద్దు రాజ్యాలపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నది. బర్మా, ఇండియా, మలేసియా, సింగపూర్, ఇండొనేసియాలలో ప్రభుత్వాలను కూలద్రోయాలని మావో మురా కొందరిని రెచ్చగొడుతున్నది," అని ఆ పత్రిక వ్రాసింది.

నాగభూమి చైనా సరిహద్దుకు దగ్గరలో గల భారతీయ రాష్ట్రమని పేర్కొంటూ, అక్కడి నాగ విద్రోహులకు చైనా సహాయం చేస్తున్నందుకు ఇండియా పీకింగ్‌కు ఒక అసమ్మతి పత్రాన్ని జూన్ 19 వ తేదీన పంపించిందని కూడా ఆ పత్రిక ఉదహరించింది.

ఇరుగు పొరుగు జాతులవారిని జయించి బానిసలుగా చేసుకున్న ప్రాచీనకాలపు చైనీస్ చక్రవర్తులను ఈ మధ్య ఒక సందర్భంలో మావో సేటుంగ్ ప్రస్తుతించాడని, తమ విస్తరణ కాంక్షకు సమర్థనగానే ప్రస్తుత పీకింగ్ పాలకులు ఈ పని చేస్తున్నారని "న్యూటైమ్స్" విమర్శించింది.

బర్మా, వియత్నాం, కొరియా, మంగోలియాలను చైనా పునరాక్రమించాలని "చైనీస్‌డెస్టినీ" అనే తన పుస్తకంలో వ్రాసిన చాంకైషేక్‌కు మావోకు లేదా లేదని చెబుతూ చైనీస్‌దాల బాలికలు పిన్న వయస్సు నుంచి చదువుతున్న "ఆధునిక చైనా చరిత్ర"లో పీకింగ్ సామ్రాజ్య విస్తరణ పథకాల వివరణ వుంటున్నదని, అయితే ఆ పుస్తకంలోని మ్యాపులో చైనీయులదిగా గుర్తించినదేశాలు చైనాచేతిలో ఎన్నడూలేవని సోవియెట్ పత్రిక వ్రాసింది.

పొనుగుపాడులో హరిజనుల ఇళ్ళ స్థలాలకు పట్టాల ప్రదానం

రాజుపాలెం. జులై 5—గుంటూరుజిల్లా సత్తెనపల్లి తాలూకా రాజుపాలెం సమితికి చెందిన పొనుగుపాడులోని 88 హరిజన, త్రైస్తవ కుటుంబాలకు 7_30 ఎకరాల భూమిని ఇండ్ల స్థలాలకు ప్రభుత్వంవారు ఏర్పాటు చేశారు.

సమితి ప్రెసిడెంటు శ్రీ యర్రెడ్డు నాగిరెడ్డి అధ్యక్షతన జరిగినసభలో శాసనమండలి సభ్యులు శ్రీ కాసు వెంగళరెడ్డి హరిజన కుటుంబాలవారికి పట్టాలను అందజేశారు.

సత్తెనపల్లి తహశీల్‌దారు శ్రీ ఎస్. మహబూబ్‌అలి, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ టి. పద్మనాభరావు హాజరయారు.

సంవత్సరంగా వేతనాలు అందని ఉపాధ్యాయులు

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5— గుంటూరు సమీపంలోగల పేరేచర్లలోని ఎస్. జి. యు. అర్. హైస్కూల్ ఉపాధ్యాయులు, ప్రభుత్వం ఆ స్కూల్‌కు గ్రాంటును విలువు చేయడంలో, గత సంవత్సరం జూన్‌నుంచి జీతాలు కుండా పనిచేస్తున్నారు.

భవనానికి మంజూరుచేసిన సొమ్ము సు మేనేజిమెంట్ ఇతర ప్రయోజనాలకు వినియోగించిన కారణంగా గ్రాంటును ఉపసంహరించారు. ఆ మొత్తాన్ని రాబట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నవి.

బొబ్బిలి సమితిలోని ఎలిమెంటరీస్కూల్ టీచర్స్‌కు సెలవు వేతనం, ఇంక్రిమెంట్లు, కరవుభత్యం బకాయిలను నిధులులేక చెల్లించలేదట. వీటిని చెల్లించడానికి కృషి జరుగుతున్నది.

నేడు శాసన సభలో శ్రీ ఈశ్వరరెడ్డి, శ్రీ ఈలివాడపల్లి అడిగిన ప్రశ్నలకు సమాధానం విద్యాదుంత్రి శ్రీ టి. వి. రావు ఈ సమాచారాన్ని తెలియ జేశారు.

ఐ. సి. ఎస్. అధికారిపై హక్కుల తీర్మానం

అసెంబ్లీలో ప్రోసివేత

హైదరాబాద్, జులై 5— తాను మొన్న మార్కాపురంలో రెవిన్యూ డోర్టు ఆఫీసుకు వెళ్ళినప్పుడు ఐ. సి. ఎస్. అధికారి శ్రీ వి. కె. రావు తనపట్ల అపమర్యాదగా ప్రవర్తించారన్న కారణాన ఒక స్వతంత్ర పార్టీ సభ్యుడు ఆయనపై తెచ్చిన హక్కుల తీర్మానాన్ని స్పీకర్ నేడు అసెంబ్లీలో ప్రోసీ పుచ్చారు.

హక్కుల సంఘానికి పంపవలసినంతటి ప్రాథమికమైన అభియోగం ఈ సందర్భంలో లేదని స్పీకర్ చెప్పారు. తీర్మానాన్ని ప్రతిపాదించిన సభ్యుడు కూడా తనకు ఏ విధంగా అమర్యాద జరిగిందీ చెప్పలేదని స్పీకర్ అన్నారు. ఆ అధికారి తాను శాసన సభ్యునిపట్ల ఎలాంటి అమర్యాద చూపలేదని స్పష్టంచేస్తూ ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాస్తూ దాని ప్రతిని స్పీకర్‌కు కూడా పంపారట.

స్పీకర్ రూలింగు ఇచ్చిన తరువాత పెద్దమంచి ప్రతిపక్ష సభ్యులు లేచి రూలింగువల్ల ఏర్పడగల పరిణామాలపట్ల తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. కాని, ఇకదానిపై ఎలాంటి చర్చి జరగడానికి స్పీకర్ అనుమతించలేదు.

అయితే, హక్కులకు భంగం ఎప్పుడు కలుగుతుందని తన గదిలో ప్రతిపక్ష నాయకులతో చర్చించడానికి స్పీకర్ అంగీకరించారు. ఈ సూచనను ముఖ్యమంత్రి చేశారు.

హుబ్లి సమీపంలో బస్సు ప్రమాదం

ఇరువురి మృతి, ఆరుగురికి గాయాలు

హుబ్లి, జులై —బెంగుళూర్ వెళుతున్న ఒక విలాసయాత్రాబస్సు నిన్న ఒక చెట్టుకు డీకొనగా ఇద్దరు అక్కడిక్కడే మరణించారు. మరి అయిదుగురికి తీవ్రమైన గాయాలు తగిలినవి.

పూనా_బెంగుళూరు డారియ రహదారిలో ఇక్కడికి దాదాపు 30 మైళ్ల దూరంలో గల షిగ్‌గామ్ అనే పట్టణం సమీపంలో ఈ దుర్ఘటన జరిగింది.

రోడ్డుమీదవున్న ఒక దున్నపోతును తప్పించుకొనడానికి చేసే ప్రయత్నంలో డ్రైవరు స్టీరింగ్‌పై కంట్రోలు కోల్పోయినట్టు చెప్పబడింది.

విజయవాడలో బాలుర అపహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ జులై 5— ఆజాదుబాబూపు బలిష్టుడు అయిన ఒక సన్నని వ్యక్తి నిన్న సాయంత్రం కొత్తపేటలో ముగురు బాలురను అపహరించు పోయిన ఉదంతం నేడు వెల్లడయినది.

అపహృతులయిన బాలురలో ఒకడైన చిలుకూరిసీతారామరాజు ఆజాదుబాబుబంధాలనుంచి తప్పించుకొని, కృష్ణలంకకుచెందిన భ్రమరాంబ పురంలో కాపురంవుంటున్న తమ తలిదండ్రులకు అపహరణ వివరాలు తెలియ జేశాడు.

కొత్తపేటనుంచి ఇద్దరు బాలురు గవర్నరుపేటలోని హోటల్ మనోరమ ఎక్కి సందువరకు వచ్చి అక్కడనుంచి తప్పించుకు పారిపోయారు. మూడవ బాలుని జాడ వివరాలు తెలియరాలేదు.

సీతారామరాజు తండ్రి చిలుకూరి గంగరాజు నేట

మధ్యప్రదేశ్ మంత్రివర్గ వ్యవహారాలు

రాజీనామా ప్రతిపాదన విరమణకు ముఖ్యమంత్రి శ్రీ జి. ఎన్. సింగ్ సమ్మతి?

భోపాల్, జులై 4—

కాంగ్రెస్ నుంచి విడిపోయిన శాసన సభ్యుల కోర్కె పై మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవింద నారాయణ్ సింగ్ తన పదవికి రాజీనామా ఇవ్వాలన్న సంకల్పాన్ని విరమించుకున్నారు.

గత కొద్ది కాలంగా "ఆరోగ్య కారణాల" మూలంగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ గోవిందనారాయణ్ సింగ్ తన పదవికి రాజీనామా ఇస్తానని చెప్పడంతో అధికార సంయుక్త విధాయక్ దళ్‌లో ఏర్పడిన అనిశ్చిత పరిస్థితి, సంవత్సరం క్రితం తన నాయకత్వాన కాంగ్రెస్ సంస్థ నుంచి బయటకు వచ్చిన కాంగ్రెసు శాసన సభ్యులు అధికారంలో ఉండమని ఆయనను ఒప్పిం డంతో తొలగిపోయింది.

పార్టీ నుంచి విడిపోయిన శాసనసభ్యుల అత్యవసర సమావేశం రెండు గంటల సేపు ఇక్కడ జరిగింది.

ఆ సమావేశంలో రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితిని గురించి చర్చించారు. సమావేశానంతరం పి. డబ్ల్యు. డి. శాఖ మంత్రి శ్రీ నర్మదా ప్రసాద్ శ్రీ వాస్తవ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అనారోగ్య కారణాల మూలంగాను, 75 సంవత్సరాల ముదునలి తల్లి ఆనారోగ్యకారణంగా తన పదవికి రాజీనామా ఇస్తానని ముఖ్యమంత్రి తెలియజేశారని, కాని, ఆయనను పదవిని కొనసాగించమని ఒప్పించామని అయన తెలియజేశారు.

సమావేశం ముఖ్యమంత్రి నివాస గృహంలో జరిగింది. 56 మంది సభ్యులకు 52 మంది సమావేశంలో పాల్గొన్నారు.

ఆనారోగ్యంగా ఉన్నప్పటికీ శ్రీ సింగ్ సమావేశంలో పాల్గొన్నారని తెలుస్తున్నది. అయితే పత్రికలవారిని కలుసుకోడానికి నిరాకరించినట్టు తెలుస్తున్నది.

విశ్రాంతికోసం దీర్ఘకాలం సెలవు తీసుకుంటారా అని అడిగిన ప్రశ్నకు శ్రీ శ్రీవాస్తవ ఇప్పుడు ఎక్కడికి వెళ్లే సమస్య లేదన్నారు.

ముఖ్యమంత్రి గనుక పదవి నుంచి తప్పుకుంటే ఎస్. వి. డి. ప్రభుత్వం పడిపోతుందని సమావేశంలో అందరూ అభిప్రాయపడ్డారని, అందువలన పదవి నుంచి తప్పుకోనివ్వదని ఒప్పించినట్టు అయన చెప్పారు.

"అయన కోర్కెలు ననుసరించి ప్రభుత్వాన్ని నడపమని పూర్తి అధికారాలు" అయనకు ఇచ్చినట్టుకూడా అయన చెప్పారు.

రాజీనామా ఇవ్వాలనేది వ్యక్తిగత కారణాలని ముఖ్యమంత్రి వివరించినట్టు శ్రీ శ్రీవాస్తవ తెలియజేశారు.

శ్రీ తివారి ఖండన

శ్రీ శ్రీ వాస్తవ పత్రికలవారితో చెప్పిన విషయాన్ని స్థానిక సంస్థల శాఖమంత్రి శ్రీ ఎస్. సి. తివారి ఖండించారు.

ముఖ్యమంత్రి తన రాజీనామా విషయంలో గట్టి పట్టుదలలో ఉన్నారని, కొత్త నాయకుని ఎన్నుకోడానికి అయిదు రోజులు గడువు ఇచ్చారని అయన చెప్పారు.

కాంగ్రెస్ నుంచి విడిపోయినవారు ప్రత్యేక సమావేశం జరపడంపట్ల రాజమాత వర్గం తీవ్ర వైఖరి తీసుకున్నట్టు తెలుస్తున్నది.

కొద్దిలో తప్పిన రైలు ప్రమాదం

భద్రదతాదళాల అప్రమత్తత ఫలితంగా

షిల్లాంగ్, జులై 4—ప్రేలని బాంబును నకాలంలో కనిపెట్టడం మూలంగా నిన్న పెద్ద రైలు ప్రమాదం తప్పిపోయినట్టు నేడిక్కడ అధికారరీత్యా తెలిసింది.

ఈ బాంబును నాగవిద్రోహులు పెట్టినట్టు నమ్ముతున్నారు. ఈ బాంబు ఈశాన్య ఫ్రాంటియర్ రైల్వే మండలంలో మెజంగా రైల్వే స్టేషన్ సమీపంలో రైలు మార్గంపై పెట్టారు.

అస్సాంలోని సిబ్‌సాగర్ జిల్లాలో నాగభూమి సరిహద్దున మెజంగా రైల్వేస్టేషన్ ఉంది.

రైల్వే రక్షణ దళానికి చెందిన కావలాబృందం ఈ బాంబును నిన్న తెల్లవారుజామున కనుగొని, తీసివేసినట్టు అధికార వర్గాలు తెలియజేశాయి.

పదిహేను రోజులలో, రైళ్ళను పడగొట్టడానికి నాగభూమి సరిహద్దులో చేసిన ప్రయత్నాలలో ఇది రెండవది.

మద్రాసు రాష్ట్రంపేరు తమిళనాడుగా మార్పు

పార్లమెంటులో త్వరలో బిలు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 4— మద్రాసురాష్ట్రం పేరును తమిళనాడుగా మార్చడానికి ఉద్దేశించిన అధికార బిల్లును జులై 22 వ తేదీన ప్రారంభంకానున్న పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెడతారు

రాష్ట్రం పేరును మార్చవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను పురస్కరించుకొని ఈ బిల్లు ప్రవేశపెడుతున్నారు.

న్యాయమంత్రిత్వ శాఖను సంప్రతించి బిల్లును రూపొందించి, మద్రాసు ప్రభుత్వం అభిప్రాయంకోసం పంపారు. మద్రాసు శాసనసభ దాన్ని ఆమోదించిన వెంటనే హోం మంత్రిత్వ శాఖ ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతారు.

అస్సాం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ

వచ్చేపార్లమెంట్‌సమావేశంలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ, జులై 4—అస్సాం పునర్వ్యవస్థీకరణకు పార్లమెంట్ వచ్చే సమావేశంలో ప్రతిపాదించాలని సంకల్పిస్తున్నట్టు హోం మంత్రిత్వశాఖ నేడు పార్లమెంట్ సెక్రటేరియట్‌కు తెలియజేసింది.

ఈ బిల్లు ఇంకా సిద్ధంకాలేదు. అస్సాం పునర్వ్యవస్థీకరణ సమస్యను గురించి ఇంకా పరిశీలించవలసి వున్నది.

అయితే, న్యాయ, మంత్రిత్వ శాఖతో సంప్రతించి హోం మంత్రిత్వ శాఖ బిల్లును రూపొందించి, ఆగస్టులో లోకసభలో ప్రవేశపెట్టవచ్చునని అనుకుంటున్నారు. వచ్చే సమావేశంలోనే ఈ బిల్లును పార్లమెంట్ ఆమోదించగలదని హోం మంత్రిత్వ శాఖ భావిస్తున్నది.

సెంట్రల్ జాతీయ సైనిక దళాలు జరిపిన దాడులలో రెండు వేలమంది కమ్యూనిస్టులను అరెస్టు చేసినట్టు జకర్తా వార్త.

బకాయిల వసూలులో సహకార బ్యాంకుల నిర్లక్ష్యం: ఎల్. కె. ఝా విమర్శ

హైదరాబాద్, జులై 4—

ఆంధ్రప్రదేశ్‌లోని కోపరేటివ్ బ్యాంకులు అప్పులను తక్కువగా వసూలుచేయడాన్ని రిజర్వు బ్యాంక్ గవర్నరు శ్రీ ఎల్. కె. ఝా నేడు విమర్శించారు.

పెద్దఎత్తున బకాయిలు ఉంచినందుకు కూడా విమర్శించారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ అయన పై విమర్శచేశారు. రిజర్వుబ్యాంకి ఇచ్చిన పరపతిని పూర్తిగా ఉపయోగించుకోకుండా ఈ బకాయిలు అడ్డుకొట్టాయని కూడా అయన చెప్పారు.

గత రెండు సంవత్సరాలలోను బకాయిలు రెట్టింపు అయ్యాయని, పరపతి సౌకర్యాలను కొన్ని సందర్భాలలో 70 శాతం వరకూ ఉపయోగించ లేకపోయాయని అయన తెలియజేశారు.

పాకిస్తాన్‌కు దొంగ రవాణా

అరికట్టడానికి పంజాబ్ సరిహద్దులోరక్షణదళాల చర్యలు

అమృతసర్, జులై 4—నిన్న జరిగిన సంఘటన తరువాత భారతీయ సరిహద్దు రక్షణ దళాలు అమృతసర్ జిల్లాలోనిఇండో-పాకిస్తాన్ సరిహద్దు మొత్తంపై దొంగ రవాణా అరికట్టేందుకు దాడిచేశారు.

ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి నౌషేరాధల్లా వద్ద దొంగ రవాణాదారులకు, రక్షణ దళాలకు మధ్య పరిహేను నిమిషాల సేపు తుపాకి కాల్పులు జరిగినట్టు తెలుస్తున్నది. పాకిస్తాన్ ప్రాంతంనుంచి దొంగ రవాణాదారులు భారత భూభాగంలో ప్రవేశిస్తూ ఉండగా భారత సరిహద్దు రక్షణ దళాలు వారిని సవాల్ చేయగా, వారు రక్షణ దళాలపై కాల్పులు జరిపారని, అందుపై రక్షణ దళాలు తిరిగి కాల్పులు జరిపినట్టు అ వార్తలనుబట్టి తెలుస్తున్నది.

భారత రక్షణ దళాలు ఒకనిని పట్టుకున్నారు. మిగిలినివారు పారిపోయారు.

పట్టుబడినవాని నుంచి 70 కిలోల నల్లపండును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ సుమారు 60 వేల రూపాయలు ఉంటుంది. ఒక రైఫిల్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు.

పాకిస్తానీయుడు శ్రీ ఘర్ మహమ్మద్‌ను పాస్‌పోర్ట్ నిబంధనలను అతిక్రమించాడనే ఆరోపణపై సరిహద్దు రక్షణ దళాలు చెందిన గస్తీ దళంవారు అరెస్టు చేశారు. అతని వద్ద రివాల్వర్ కూడా స్వాధీనం చేసుకున్నారు.

వాఘదారియోకు ఉత్తరంగా పురి ఒక గూఢచారిని పిరి ఒక గస్తీదళం అరెస్టు చేసింది. దర్యాప్తు జరుగుతోంది.

ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆచార్య

హైదరాబాద్, జులై 5—నెదర్‌లాండ్స్‌లోని రోడర్‌డామ్‌లో వచ్చే సెప్టెంబర్‌లో జరుగనున్న కొవ్వు పదార్థాల పరిశోధనపై సంబంధించిన అంతర్జాతీయసంస్థ 8వ మహాసభకు డాక్టరు కె. టి. ఆచార్యను ఆహ్వానించారు.

ఈ మహాసభ సందర్భంలో జరిగే నూనెల హైడ్రోజెనేషన్‌పై సహవేశానికి అధ్యక్షత వహించవలసిందిగా ఆయనను ఆహ్వానించారు. డాక్టర్ ఆచార్య హైదరాబాద్‌లోని రీజినల్‌రీసెర్చి లేబొరేటరీలో సీనియర్ సైంటిస్టుగా పని చేస్తున్నారు.

మహారాష్ట్రకు బియ్యం దొంగ రవాణా

పోలీసులపై రాళ్ళు రువ్వి మూక తప్పించుకొన్న వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4— పందుగుండు సామగ్రితగినంత లేకపోవడంవల్ల పదిహేను ఒంటెలపై నిజామాబాద్ జిల్లాలో ఒక గ్రామం నుంచి మహారాష్ట్రకు 30 బస్తాల బియ్యం దొంగ రవాణా చేస్తున్న నేరస్తులు తమ చేజిక్కి తప్పించుకుపోతుండగా పోలీసులు నిస్సహాయులుగా నిలవవలసి వచ్చింది.

నేడిక్కడకు అందిన అధికార సమాచారం ప్రకారం భారత్ గ్రామంవద్ద బియ్యం దొంగ రవాణా నిరోధక బృందం పోలీసులు గత మంగళవారం నాడు ఈ ఒంటెలను పట్టుకున్నారు.

ఈ లోగా సుమారు రెండు వందల మంది సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వహీద్ నాయకత్వానగల పోలీసు బృందంపై రాళ్లు విసరగా పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపారు. రాళ్ళు విసరడం ఉధృతంకాగా పోలీసులవద్ద మందుగుండు సామగ్రి అయిపోయింది. ఈలోగా నేరస్తులు పారిపోయారు. కొంతమంది పోలీసులుగాయాలుతగిలాయి.

పి. సి. సి. కార్యవర్గం

హైదరాబాద్, జులై 4— ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం పేర్లను ముఖ్యమంత్రి రెండు, మూడు రోజులలో ప్రకటిస్తారు.

ముఖ్యమంత్రి నేటి సాయంత్రం ఢిల్లీ నుంచి తిరిగి వచ్చారు.

ఫ్రంట్ నుంచి వైదొలగడానికి పి. ఎస్. పి. నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 4— మధ్యప్రదేశ్‌లో సంయుక్త విధాయక్ దళ్ నుంచి పి. ఎస్. పి. వైదొలగడం మాత్రమే ఆ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి యత్నించగలదు.

ఈ మేరకు రాష్ట్రశాఖకు పి. ఎస్.. పి. జాతీయ కార్యవర్గం అనుమతి నిచ్చింది.

మధ్యప్రదేశ్‌లో కాంగ్రెసుఅధికారంలోకి రావడానికి లోడ్చడదని, పైనారిటీ ప్రభుత్వాన్ని బలపరచదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అక్కడ మధ్యంతరం ఎన్నికలు జరపడమాట ప్రత్యామ్నాయ మార్గమని పి. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌భానిన్ చెప్పారు.

ఈజిప్టు సైన్యంలో 200మంది ఉద్యోగుల బర్తరఫ్

కైరో, జులై 4—అరబ్ రిపబ్లిక్‌లో 200 మంది సైనికోద్యోగులను ప్రెసిడెంట్ నాసర్ తొలగించినట్టు కయిరోనుంచి దౌత్య వర్గాలద్వారా ఇక్కడకు వార్తలు చేరాయి.

అరబ్ రిపబ్లిక్ మిలిటరీ గెజిట్‌లో ఈవిషయం వెల్లడైనదని అభి వర్గాలవారు చెప్పారు.

పదవుల నుంచి తొలగించబడినవారిలో రష్యాలో శిక్షణపొందిన 10 మంది ఆఫీసర్లు, 35 మంది మేజర్-జనరల్స్ వున్నారు.

62 మంది బ్రిగేడియర్‌లను, 33 మంది కర్నల్స్‌ను, లెఫ్టినెంట్ కర్నల్స్‌ను మేజర్స్‌ను కెప్టెన్‌లను కూడా నాసర్ తొలగించారు.

మాస్కో, బెల్‌గ్రేడ్‌లతో ఇండియా వాణిజ్యం

మరింత అభివృద్ధి చెందగలదని ఢిల్లీలో శ్రీ దినేష్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, జులై 2—

ఇండియాతో ఆర్థిక సంబంధాలను మెరుగుపరచుకొనాలన్న ఆకాంక్ష సోవియెట్ యూనియన్, యుగోస్లావియాలలో తనకు కాన వచ్చినదని వాణిజ్యశాఖ మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నేటి సాయంత్రం ఇక్కడ చెప్పారు.

సోవియెట్ యూనియన్‌కు ఇండియా ఎగుమతులు ఈ ఏడాది 150 కోట్ల రూపాలకు మించగలవని, 1975 నాటికి ఇది సూటికి 50 నుంచి నూటవంతుల వరకు పెరగవచ్చునని అయన పత్రికలవారితో చెప్పారు.

బెల్‌గ్రేడ్‌లో తాను జరిపిన సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ ఇండియా, యుగోస్లావియాల మధ్య వర్తకంలో గల తేడాను తొలగించే నిమిత్తం ఇండియానుంచి ఎక్కువ సరకును కొనుగోలు చేయడానికి యుగోస్లావియా అంగీకరించినదని శ్రీ దినేష్‌సింగ్ తెలియజేశారు.

మూడు దేశాలమధ్య సహకారాన్ని పటిష్టం చేయడానికిఇండియా, యుగోస్లావియా, అరబ్ రిపబ్లిక్ దేశాల మధ్య మంత్రుల స్థాయి సమావేశం జరపడానికి బెల్‌గ్రేడ్‌లో అంగీకారం కుదిరినదని అయన అన్నారు.

ఇండియా నుంచి రైల్వే వ్యాగన్‌లను కొనుగోలు చేయడానికి సోవియెట్ యూనియన్ తన సుముఖతను తెలియజేసినట్టు ఆయన వెల్లడించారు.

ఇండియా నుంచి తాను సరకు కొనుగోలు చేయడానికి తన పౌర విమానాలను ఇండియా కొనాలని సోవియెట్ యూనియన్ వరకు విధించలేదని కూడా అయన వివరించారు.

అది కేవలం వ్యాపార పరళిలో చేసిన సూచన అని, అది మనకు ప్రయోజనకారిగా వుంటే దాన్ని పరిశీలించగలమని అయన చెప్పారు.

ఈ సందర్భంలో భారత పౌర విమాన యన శాఖ అధికారులతో చర్చలకు సోవియెట్ బృందం త్వరలో ఇండియా రాగలదని అయన వివరించారు.

ఉభయ దేశాల మధ్య వాణిజ్యంలో గల తారతమ్యాలను తొలగించడానికి యుగోస్లావియా పెక్కు చర్యలను గైకొన్నదని శ్రీ సింగ్ చెప్పారు.

మాస్కోలో భారతీయ సాంకేతిక ప్రతినిధివర్గం చాలా ఉపయోగకరమైన చర్చలు జరిపినదని, అన్ని రకాల చిక్కులను పరిష్కరించగలిగినదని శ్రీ సింగ్ చెప్పారు.

రెండు దేశాల ఎగుమతుల, దిగుమతుల పద్ధతిలో పచ్చే మార్పులను సోవియెట్ యూనియన్ కూడా గుర్తించినదని అయన అన్నారు.

రష్యాతో వాణిజ్యం అభివృద్ధికి అవసరమైన సర్దుబాట్లు చేసుకొనడం సాధ్యపడగలదని అయన అన్నారు.

పారిశ్రామికరంగంలో సహకారంపట్ల సోవియెట్ యూనియన్ "చాలా ఆతురత"గా వున్నట్టు శ్రీ దినేష్‌సింగ్ వివరించారు.

భారత ప్రతినిధివర్గం ఈ ఏడాది మాస్కో వెళ్ళినప్పుడు దాన్ని గురించి సమగ్రంగా పరిశీలించగలదని అయన తెలియజేశారు.

ప్రతి దేశం అవసరాలను, ఉత్పత్తిని అంచనా వేయడానికి ఇది తోడ్పడగలదని అప్పుడు దీర్ఘ కాలిక ప్రణాళికను రూపొందించవచ్చునని పంతి చెప్పారు.

రాష్ట్రపతి రష్యాపర్యటన

జులై 8 నుంచి 18 వ తేదీవరకు

న్యూఢిల్లీ, జులై 4—రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుస్సేన్ సోవియెట్ యూనియన్‌లో జులై 8 నుంచి 18 తేదీవరకు పర్యటిస్తారు.

ఆయన శోపాటు అయన కుమార్తె శ్రీమతి సఫియా రెహమాన్, మనుమరాలు కుమారి అంజుమ్ ఖుర్షీద్ రైల్వే మంత్రి శ్రీ సి. ఎం. పూనచా, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ రాజేశ్వర్ దయాళ్, రాష్ట్రపతి కార్యదర్శి డాక్టర్ నాగేంద్రసింగ్, సైనిక కార్యదర్శి మేజర్ జనరల్ గిల్, విదేశాంగ మంత్రిత్వశాఖలో డైరెక్టర్ శ్రీ ప్రీతిసింగ్ కూడా వుంటారు.

డాక్టర్ జాకిర్‌హుస్సేన్ సోవియెట్ యూనియన్ ప్రెసిడెంట్ వర్‌గోర్షిని, ప్రధాని కోసిగిన్‌ను కలుసుకుంటారు. సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ బ్రెజ్నేవ్‌తో కూడా అయన చర్చలు జరుపుతారు.

రొడీషియన్ ఫ్రంట్‌నుంచి విన్‌స్టన్ ఫీల్డ్ రాజీనామా

సాలిస్బరీ, జులై 5—రొడీషియన్ ఫ్రంట్ నుంచి మాజీ ప్రధాని విన్‌స్టన్ ఫీల్డు గతరాత్రి విరమించుకున్నారు.

ప్రధానమంత్రి ఇయాన్ స్మిత్ దేశాంగ మంత్రి విలియం హార్పర్‌కు పదవి నుంచి తొలగించిన అనంతరం విన్‌స్టన్ ఫీల్డు రాజీనామా చేయడం జరిగింది.

ఫీల్డ్ ప్రస్తుతం అధికారంలో వున్న పార్టీలో ప్రముఖుడైన సభ్యుడు. పార్టీ సభ్యులలో ఆయనకు పలుకుబడి బాగావుంది.

రొడీషియాగా పేరు మార్చబోయేముందు ఫీల్డ్ దక్షిణ రొడీషియాకు చివరి ప్రధాన మంత్రి. 1962లో ప్రధానమంత్రి అయ్యాడు:

అసెంబ్లీలో వార్తా పత్రిక చదివే సభ్యుడు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5— వార్తా పత్రిక చదవాలని భావిస్తే బయటికివెళ్ళి చదవండని స్పీకర్ శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీలో ఒక సభ్యునికి సూచించారు.

సభలో ఒక సభ్యుడు వార్తా పత్రిక చదవడం చూచి స్పీకర్ ఈ ఆదేశం ఇచ్చారు.

"దేశ పారిశ్రామిక ప్రగతికి పరస్పర సహకారం అవసరం"

పారిశ్రామిక వేత్తలకు శ్రీ మురార్జీ ఉద్బోధ

దుర్గాపూర్, జులై 5— పరిశ్రమలను ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధనలో సహకార విధానాన్ని అవలంభించాలని ఉపప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ ప్రభుత్వ, ప్రయివేట్ పరిశ్రమలకు విజ్ఞప్తి చేశారు.

వివిధ ప్రాంతాలలో, వివిధ రంగాలలో పనిచేస్తున్నప్పటి దేశ సమగ్రాభివృద్ధి అందరి ఏకైక లక్ష్యమని, ఈ దృక్పథంతో అంతా పనిచేయాలని అయన ఉద్బోధించారు.

ఇక్కడ సెంట్రల్ మెకానికల్ ఇంజనీరింగ్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ ఆడిటోరియంలో పారిశ్రామికవేత్తల సమావేశంలో ప్రసంగిస్తూ దేశాయ్ పై విధంగా చెప్పారు.

మరొక సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ దేశాయ్ కొందరు కార్మికులలో కాన వస్తున్న సమ్మెలు, హింసాత్మకోద్యమాలు, ప్రజాస్వామిక విరుద్ధ విధానాలకు సంబంధించిన భావాలను గర్హించారు.

దేశంలో అటవీ సంపద

పెంపుదలకు కృషి చేయాలని కేంద్ర మంత్రి శ్రీ షిండే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 5—దేశంలోని అటవీ సంపదను ఎక్కువ చేయడానికి ప్రతి ఒక్కరు ఆసక్తితో కృషి చేయాలని కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేటి రాత్రి పంబామ్మిదవ వనమహోత్సవం సందర్భంగా ఆకాశవాణిలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఒకప్పుడు అటవీ సపందతో దేశంతులతూగేదని, కాని,ఇప్పుడు ప్రపంచ అడవి వనరులలో మన దేశం తరుగు ప్రాంతంగా ఉందన్నారు. తలసరి అడవి భూమి భారతదేశంలో సగటున 0.15 హెక్టార్లు ఉందని, ప్రపంచ సగటు 1.25 హెక్టార్లు ఉందని అయన తెలియజేశారు.

ఈ అసంతృప్తి పరిస్థితికి కారణం, నిర్లక్ష్యంగా అడవులను, చెట్లను నాశనం చేసుడమే కారణ మన్నారు.

దేశంలో అటవీ సంపదను ఎక్కువ చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలు చేసిందని చెప్పారు. ప్రభుత్వమే కాకుండా, ప్రతి వ్యక్తి ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

హైదరాబాద్‌లో దొంగబియ్యంపట్టివేత

సలుగురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5— నిషా సంఘం అధికారులు నిన్న మంగల్‌హాట్, బజార్ హాట్, కాచిగూడలలో దాడులు జరిపి 75 వేల రూపాయల విలువచేసే అరు వందల క్వింటాల్స్ బియ్యం ఆహారధాన్యాల చట్టం నిబంధనలకు వ్యతిరేకంగానిలవచేసినందుకు స్వాధీనపరచుకున్నారు.

ఈ సందర్భంగా నలుగురు వ్యాపారస్తులను అరెస్టు చేశారు.

సంస్థానాధీశులకు నష్టపరిహారం

క్రింది తరగతివారికి ఉదారంగా ఇవ్వగలరట

న్యూఢిల్లీ, జులై 4 — ప్రివీపర్సు రద్దుకు హోం మంత్రిత్వ శాఖ రూపొందించిన పథకంలో చిన్న మాజీ సంస్థానాధీశులకు నష్టపరిహారం ఉదారంగా ఇవ్వాలని సంకల్పించింది.

కాబినెట్ ఉపసంఘం నిన్న స్థూలంగా ఆమోదించిన ఈపథకం ప్రకారం సంవత్సరానికి 30 వేల రూపాయల ఘోరకు నష్టపరిహారం తీసుకుంటున్న మాజీ సంస్థానాధీశులకు దానికి 12 రెట్లు నష్టపరిహారం చెల్లిస్తారు.

లక్షకుపైగా నష్టపరిహారం తీసుకుంటున్నవారికి ఎనిమిదిరెట్లు మాత్రమే చెల్లిస్తారు.

30 వేలకు పైగాను, లక్ష లోపుగాను రాజభరణాలను పొందుతున్నవారికి నష్టపరిహారంగా పదిరెట్లు చెల్లిస్తారు. ఈ నష్టపరిహారాన్ని 20 ఏళ్ళ కాలంలో ఇస్తారు, దానిపై ఎట్టి వన్ను వుండబోదు.

ప్రాంతీయ తత్వంవల్ల నష్టపోయేది ఎవరు?

యువకులకు ప్రధాని సూటి ప్రశ్న

న్యూఢిల్లీ, జులై 5—

"కుల, మత, ప్రాంతీయ సంకుచిత ధోరణులకు మీరు అతీతులుగా వుండాలి. దేశ నిర్మాణ కృషికి మీరు దోహదం చేయాలి" అని ప్రధాని ఇందిరా గాంధి యువకులకు నేడు విజ్ఞప్తి చేశారు.

భారత యువజన కాంగ్రెసు నాయకత్వ శిక్షణ శిబిరంలో మాట్లాడుతూ అమె పై విధంగా అన్నారు.

"దేశం ఎదుట వున్న లక్ష్యమేదో మీకు స్పష్టంగా గుర్తించాలి. దాని నుంచి మిమ్మల్ని దూరంచేసే ఏ మార్గాన్నయినా విడనాడాలి. సమ్మెలు ఆందోళనలు మీకుగాని, దేశానికి గాని ప్రయోజనకరం కావు.

"ఒక మతం మరొక మతాన్ని ద్వేషిస్తుంటే ఏదేశం పురోగమించలేదు. ఒకే మహాసమాజంలో అన్ని మతాలవారు సోదరులవలె జీవించాలి. అదే మనదేశానికి శక్తిని కలిగిస్తుంది. ఒక మతానికి చెందినవారు మరొక మతంవారికంటె బలవంతులైనప్పుడే దేశం పురోగమిస్తుందనే దురభిప్రాయాన్ని విడనాడాలి." అని ప్రధాని ఉద్బోధించారు.

ప్రాంతీయ తత్వాన్ని ప్రోత్సహించే వారిని కూడా అమె తెగనాడారు. "దేనివల్ల ఎవరి రాష్ట్రంలో వారికి వారు ఉద్యోగాలను సంపాదించిపెట్టవచ్చు కాని, వీరికి ఇతర ప్రాంతాలనుంచి సమర్థులనువారు రాకుండా చేయడానికి మాత్రమే ఇది తోడ్పడుతుంది. అమెరికాను చూడండి, అది ఎంతో అభివృద్ధి చెందినా, ఇప్పటికీ ప్రపంచంలో అన్య దేశాలనుంచి ప్రతిభవంతులను ఆకర్షిస్తున్నది" అని ప్రధాని అన్నారు.

ఈ సందర్భంలో గత సంవత్సరం పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఘోరాలను అమె ఉదహరించి "బెంగాల్‌నుంచి పరిశ్రమలు ఉపసంహరింపబడితే నష్టంఎవరికి? బెంగాల్ యువకులకే కదా?" అని అమె ప్రశ్నించారు.

తెలంగాణాలో భూమి కొనుగోలు సమస్య

ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్టు రెవిన్యూమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5 — తెలంగాణా ప్రాంతంలో భూమి కొనాలన్నా, అమ్మాలన్నా ముందుగా తహశీల్‌దారు అనుమతి తీసుకోవాలని ఉన్న హైదరాబాద్ కౌలుదారీ చట్టంలోని 47 వ నిబంధనను తొలగించే విషయం మంత్రివర్గం ఇప్పుడు పరిశీలిస్తున్నదని రెవిన్యూశాఖమంత్రి శ్రీ వి.వి. రాజా నేడు రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

శ్రీ దాసిలాల్ గోపాలకృష్ణయ్య ప్రవేశపెట్టిన ఆనధికార బిల్లుపై చర్చలో జోక్యం కలిగించుకొని మంత్రి ఈ విషయం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంతం) కౌలుదారీ, వ్యవసాయ భూముల చట్టంలోని 47, 48, 49, 50 నిబంధనలను తొలగించాలని అతిక్రమణం కోరుతున్నారు. మంత్రి తన ప్రసంగంలో 47వ నిబంధనను తొలగించాలని ప్రాంతీయ కమిటీ పరిగ్రహించినట్టు తెలియజేశారు.

47వ నిబంధన భూమి కొనుగోలు, అమ్మకాలను ప్రమేయం చేయడానికి ఎగ్జిక్యూటివ్ నిర్బంధాన్ని మాత్రం చేయగలదని అయన వివరించారు. ఈ నిబంధన పేదలకు సహాయపడేదిగా గాక, అడ్డంకిగా తయారైందన్నారు. భూమి ఏలుబడి పూర్వం పేదలకు అమ్మిన భూములను, 47వ నిబంధనక్రింద అనుమతి తీసుకోకుండా చెప్పడానికి రైతులు ఇప్పుడు పేదల నుంచి ఆ భూములు తిరిగి స్వాధీనం చేసుకుంటున్నారని అయన తెలియజేశారు.

ఈ అనధికార బిల్లును ప్రాంతీయ కమిటీకి నివేదించాలన్న ప్రతిపాదనను రెవిన్యూ మంత్రి విమర్శించి తరువాత వాయిదా చేశారు.

శ్రీ దాసిలాల్ గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, ఆంధ్ర ప్రాంతంలో పట్టిన భూమి మితి చట్టం అమలుజరుపుతూ తెలంగాణా ప్రాంత కౌలుదారీచట్టం నవరిస్తూ చట్టం తీసుకొచ్చిన తరువాత, తెలంగాణాలో భూముల కొనుగోలుపై నిర్బంధం అనవసరమైనదని వివరించారు. తెలంగాణాలో కుటుంబ భూ పరిమితికి, ఆంధ్రలోని కుటుంబ భూపరిమితికి చాలా వ్యత్యాసం ఉందని కూడా అయన చెప్పారు. పైగా, 47 నిబంధన పేదలను రక్షించడానికి అధికారులకు అవకాశం ఇస్తున్న దని చెప్పారు.

స్వాతంత్ర్య సమితి సభ్యులకు జాతీయ సైన్యంలో సమానావకాశాలు

న్యూఢిల్లీ, జులై 5—భారత స్వాతంత్ర్య సమితి సభ్యులనుఇకనుంచిజాతీయసైన్యంలో సమానంగా పరిగణించబడుతుందని కేంద్ర హోంశాఖ నేడు తెలియజేసింది.

వీరందరికి కేంద్ర ప్రభుత్వం రాజకీయ బాధితులకు ఇచ్చే అన్ని సౌకర్యాలు అభిస్తాయి.

రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇదేవిధంగా పరిగణించమని కేంద్రం ఆదేశించింది.

"దుకాణాలకు ఆదివారమే సెలవు దినంగా వుండాలి"

కార్మిక మంత్రికి శ్రీ బన్సీలాల్‌గుప్తా విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 5—దుకాణాలకు ఆదివారం బదులు సోమవారంనాడు సెలవు దినంగా ప్రకటించడంవల్ల దుకాణదారులు చెప్పుకు చిక్కులేదు ఎదుర్కొనవలసి వస్తుందని వాణిజ్య పరిశ్రమల మండలి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బన్సీలాల్‌గుప్తా నేడు చెప్పారు.

ఆదివారంనాడు థియేటర్లు, తపాలా, రైల్వేశాఖలు, తదితర కార్యాలయాలకు సెలవు దినమైనందువల్ల దుకాణాలు ఆదివారం, సోమవారం రెండు రోజులు పనిచేయడం కష్టమని అయన అన్నారు.

థియేటర్లు, రైల్వేలలో ఆదివారంనాడు బాగా రాబడికలిగి వుండగలదని అయన అన్నారు. ఆదివారం తపాలా కార్యాలయాలకు సెలవు దినమైనందువల్ల బ్యాంకి డ్రాఫ్టులు, రైల్వే టికెట్లు సోమవారంనాడు అందజేయడం జరుగుతుందని అయన అన్నారు.

అయితే బ్యాంకుల నుంచి డ్రాఫ్టులు తీసుకొనడంగాని, రైల్వేల నుం

ఆంధ్ర యూనివర్సిటీ

బి. ఇ. డిగ్రీ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, జులై 5—

1968 మే జూన్ నెలలలో జరిగిన ఆంధ్ర యూనివర్సిటీ బి. ఇ డిగ్రీ పరీక్షలో ఈ దిగువ రిజిస్టర్ నంబర్లు గల అభ్యర్థులు ఉత్తీర్ణులైనారు.

బి.ఇ. V ఇంటిగ్రేటెడ్

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింగ్షన్‌తో మొదటి తరగతిలో ఉత్తీర్ణత : 1526 61

మొదటి తరగతిలో ఉత్తీర్ణత : 1493 502 03 22 25 29 30 32 34 38 40 48 51 53 54 66 69 70 84 87 90 91 92 93 95 96

రెండవ తరగతి: 1494 98 500 03 04 06 06 07 11 15 16 20 37 39 41 42 50 58 58 60 68 72 80 83 86 97 98 99 400

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఫీరీ ఉత్తీర్ణత : 1495 1544 55 59 62 63 71 74 75 76 78 82 85 88 89.

ఎలక్ట్రికల్ మెషర్‌మెంట్స్‌లో ఉత్తీర్ణత: 1554 1555.

ఎలక్ట్రికల్ పవర్ స్టేషన్స్‌లో ఉత్తీర్ణత: 1495 1544 59 62 63 71 74 75 76 78 82 85 88 89.

అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్ i లో ఉత్తీర్ణత: 1495 1544 55 59 62 63 71 74 76 78 82 85 88 89.

ఎలక్ట్రికల్ మెషినరీ ii లో ఉత్తీర్ణత : 1495 1544 55 59 62 63 71 74 75 76 78 82 85 88 89.

ట్రాన్స్‌మిషన్స్ డిస్ట్రిబ్యూషన్‌లో ఉత్తీర్ణత : 1495 1544 55 59 62 63 71 74 75 76 78 82 85 88 89.

జనరేషన్, యుటిలైజేషన్‌లో ఉత్తీర్ణత: 1495 1555 59 62.63 71 74 75 78 85 88 89.

ఎలక్ట్రికల్ డిజైన్స్ డ్రాయింగ్ అండ్ మెటీరియల్ ii లో ఉత్తీర్ణత : 1495 1544 55 59 62 63 71 74 75 76 78 82 85 88 89.

ప్రాక్టికల్స్

ఎలక్ట్రికల్ మెషినరీలో ఉత్తీర్ణత : 1495 1544 55 59 62 63 71 74 75 78 82 85 88 89

ప్రాజెక్టు, మౌఖికం : 1495 1555 59 62 63 71 74 75 76 78 82 85 88 89

ఈ దిగువ రిజిస్టర్ నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి : 1492 99 1501 09 28 36 64 73 77

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచి

డిస్టింగ్షన్‌తో మొదటి తరగతిలో ఉత్తీర్ణులైనవారు : 1631 42 43 57 62 65 73 75 81 85 94 95 96 97 98మరియు 708.

మొదటి తరగతిలో ఉత్తీర్ణత : 1604 06 07 08 09 11 12 16 17 18 20 23 25 28 34 37 38 40 41 47 48 49 50 53 56 59 66 67 70 72 74 80 82 86 88 89 90 91 92 93 99 700 01 03 04 06 12.

రెండవ తరగతిలో ఉత్తీర్ణత : 1602 03 05 10 13 14 19 22 24 26 27 29 30 32 33 35 39 44 45 51 55 60 64 68 71 76 77 702 05 07 10 13.

థీరీ

ఇన్‌డస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఉత్తీర్ణత : 1615 46 54 63 78 87 709 14.

హైడ్రాలిక్ మెషినరీ అండ్ సిస్టమ్స్‌లో ఉత్తీర్ణత : 1615 46 54 63 78 87 709

థీరీ ఆఫ్ మెషిన్స్‌లో ఉత్తీర్ణత : 1615 46 54 63 709.

మెటలర్జీలో ఉత్తీర్ణత : 1615 46 54 63 78 87 714.

పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత: 1615 46 63 78 87 714 16.

మెట్రోలజీ. మెషిన్ టూల్స్‌లో ఉత్తీర్ణత : 1615 46 54 63 78 87 714 16.

ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత : 1615 646 54 63 68 87 714 16

హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్‌లో ఉత్తీర్ణత : 1678 87

ప్రాక్టికల్స్

హైడ్రాలిక్ మెషినరీ అండ్ సిస్టంస్‌లో ఉత్తీర్ణత : 1615 646 54 63 78 87

మెట్రోలజీ అండ్ మెషిన్ టూల్స్‌లో ఉత్తీర్ణత : 1615 646 54 63 78 87 709 14

డిజైన్ ప్రాజక్టు వైవావీస్‌లో ఉత్తీర్ణత : 1615 646 54 63 78 87 709 14

ఈ దిగువ రిజిస్టర్ నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి : 1636 1643—ఎ 1683 1684 1715.

మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్: మెర్చెన్ ఇంజనీరింగ్ (బచ్చికం) డిస్టింగ్షన్‌తో మొదటితరగతిలో ఉత్తీర్ణత ఎవరూ లేరు.

మొదటితరగతిలో ఉత్తీర్ణత: 1719 720 21 22

రెండవతరగతిలో ఉత్తీర్ణత: 1717 మాత్రమే.

ఈ దిగువ రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాతప్రకటించబడతాయి.

బి. ఇ. డిగ్రీ పరీక్ష

సైన్సు గ్రాడ్యుయేట్సుకు మూడు సంవత్సరాల కోర్సు

111/111 ఎలక్ట్రికల్‌బ్రాంచి

డిస్టింగ్షన్‌తో మొదటి తరగతిలో ఉత్తీర్ణత : 2064 మాత్రమే.

మొదటి తరగతిలో ఉత్తీర్ణత : 2056 65 66 71

రెండవ తరగతిలో ఉత్తీర్ణత : 2055 57 58 59 60 61 62 68 74 75 76 77 78 79 80 81

థీరీ

ఇండస్ట్రియల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఉత్తీర్ణత : 2068 69 70 72 73

ప్రైమ్ మూవర్స్ అండ్ పంప్స్‌లో ఉత్తీర్ణత : 2068 69 72 73

ఎలక్ట్రికల్ పవర్ i లో ఉత్తీర్ణత : 2068 69 70 72

ఎలక్ట్రికల్ పవర్ ii లో ఉత్తీర్ణత : 2068 69 70 72 73

ఎలక్ట్రికల్ మెషినరీ ii లో ఉత్తీర్ణత : 2068 69 72 73

ఎలక్ట్రికల్ డిజైన్, డ్రాయింగ్ అండ్ మెటీరియల్ i లో ఉత్తీర్ణత : 2068 69 70 72 73

ఎలక్ట్రికల్ మెజర్‌మెంట్స్‌లో ఉత్తీర్ణత :2068 69 70 72 73

ఎలక్ట్రానిక్స్‌లో ఉత్తీర్ణత : 2068 69 70 72 73.

ప్రాక్టికల్స్

ప్రైమ్ మూవర్స్ అండ్ పంప్స్‌లో ఉత్తీర్ణత : 2068 69 70 72 73

ఎలక్ట్రికల్ మెషినరీ ii లో ఉత్తీర్ణత : 2068 69 73.

ప్రాజెక్టు (వివావోస్)లో ఉత్తీర్ణత : 2072 073

2067 రిజిస్టర్ నంబరు గల అభ్యర్థి ఫలితం తరువాత ప్రకటించబడుతుంది.

iii/iii మెకానికల్ ఇంజనీరింగ్ బ్రాంచ్

డిస్టింగ్షన్‌తో మొదటి తరగతిలో ఉత్తీర్ణత: 2088 105.

మొదటి తరగతిలో ఉత్తీర్ణత : 2082 83 85 87 89 90 91 93 95 97 98 99 102 03 04 06 07 08 09

రెండవ తరగతిలో ఉత్తీర్ణత: 2084 86 96 110

2094 రిజిస్టరు నంబరుగల అభ్యర్థి ఒక్క థియరీ ఆఫ్ మెషీన్స్ ii లో తప్ప అన్ని సబ్జక్టులలో ఉత్తీర్ణుడైనాడు.

ఈ దిగువ రిజిస్టరు నంబర్లుగల అభ్యర్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడతాయి : 2092 2100.

తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి

టెండరు నోటీసు

టి. O. C. No. Adv. 38/SE/68 తేదీ. 29.6.68.

1. ఈ దిగువ ఉదహరించిన పనులకు తిరుపతి టి. టి. దేవస్థానం. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌వారిచే రిజిస్టరైన కంట్రాక్టర్ల నుంచి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లను కవరులో పెట్టి సీలువేసి 1968 జులై 24 సాయంత్రం 3 గంటలకు గాని లేక అంతకు ముందుగా గాని సూపరింటెండింగ్ ఇంజనీర్, టి. టి. దేవస్థానమ్స్, తిరుపతి వారికి చేరి తీరవలయును.

2. టెండరు డాక్యుమెంట్లు ఖరీదుగా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేక ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ వారినుండి, చెలానాలు కట్టి తిరుపతి, టి. టి. దేవస్థానమ్స్, సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి ఆఫీసునుండి జులై 15 నుండి 1968 జులై 23 వరకు (రెండురోజులూ కలిపి) ఆఫీసు పనిచేసే రోజున, పనిచేసే టైములో ఎప్పుడైనా టెండరు డాక్యుమెంట్లను పొందవచ్చు.

3. టెండరు డాక్యుమెంట్లు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు చేయువారు టెండరు డాక్యుమెంట్లను తిరుపతిలోని సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి ఆఫీసునుండి తీసుకొనుటకు తమ ఏర్పాట్లను తామే చేసుకోవాలి.

4. ఈ నిబంధన షరతులను సప్లై చేయవలసిన 4, 11 అంశాలకు వర్తించదు. ఈ డాక్యుమెంట్లు టెండరుదారు బాధ్యతపైన పోస్టుద్వారా పంపబడును. అందువలన కలిగే అలస్యానికిగాని లేక పరిణామాలకుగాని డిపార్ట్‌మెంట్‌కు బాధ్యత లేదు.

టి.నెం.	పని పేరు	పని విలువ	ధరావత్తు ఎర్నెస్టు సొమ్ము	అగ్రిమెంట్ స్వరూపం	పూర్తిచేయు టకు గడువు	టెండరు డాక్యుమెంట్ ధర
1	2	3	4	5	6	7
1.	తిరుపతిలోని T.T.D. వర్క్‌షాప్‌లో సిమెంట్ కాంక్రీట్ T. R. No. 127 రోడ్లను వేయుట	36,800	రు. 920	L.S	8 నెలలు	రు. 10
2.	తిరుపతిలోని పాత స్నానపద్మగల 'B' టైప్ క్వార్టర్స్‌కు T.R. No. 128 అప్రోచ్ రోడ్డును నిర్మించుట.	26,200	660	L.S	4 నెలలు	10
3.	T. R. No. 129 రైల్వేస్టేషను నుండి D.P.W. స్టోర్స్, తిరుపతికి సరకుల రవాణా	31,400	790	L.S	మార్చి 31, 1969 వరకు	10
4.	T. R. No. 130 మైల్‌స్టోన్ రౌండ్లను తిరుపతి డి.పి.డబ్ల్యు. స్టోర్సుకు పల్లయి చేయుట	95,000	2,380	—	2 నెలలు	10
5.	T. R. No. 131 తిరుమల బ్లాకునెం. 1 లో 4 రూంటునమెంట్స్ 'B' టైప్ క్వార్టర్స్‌ను నిర్మించుట	69,600	1,740	L.S	8 నెలలు	10
6.	T. R. No. 132 అదే చోటున అదే తీరున Block 2 లో కట్టించుట	69,600	1,740	L.S	8 నెలలు	10
7.	T. R. No. 133 అదే చోటున అదే తీరున Block-3 లో	69,600	1,740	L.S	8 నెలలు	10
8.	T. R. No. 134 18 గదుల టెనమెంట్స్ గల 'D' టైప్‌క్వార్టర్సును తిరుమలలోని ఒకటవబ్లాక్‌లో నిర్మించుట	1,81,000	4,530	L.S	18 నెలలు	10
9.	T. R. No. 135 అదేచోటున అదేతీరున Block 2 లో కట్టుట	1,81,000	4,530	L.S	18 నెలలు	10
10.	T. R. No. 136 అదే చోటున అదే తీరున Brock 3 లో కట్టుట	1,81,000	4,530	L.S	18 నెలలు	10
11.	T. R. No. 137 తిరుపతిలోని D. P. W స్టోర్సుకు సీలింగ్ ప్లాన్లు పల్లైచేయుట	99,000	2,500	—	నెల	10
12.	T. R. No. 138 శ్రీకాకుళంలో T. T. D. సత్రం కమ్ కళ్యాణ మండపమ్ మ నిర్మించుట	1,55,000	3,880	L.S	15 నెలలు	10

(సం) టి. శ్రీనివాస మొదలై,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

మలేసియా ప్రతినిధి వర్గం ఢిల్లీలో ప్రధాని ఇందిరా గాంధితో సంప్రతింపులు జరిపినప్పటి చిత్రం

ప్రజలతో కాంగ్రెసు కార్యకర్తలసంబంధాలు

దృఢం కావాలని శ్రీ నిజలింగప్ప ఉద్బోధ

కోయంబత్తూర్, జులై 5—

గత జనరల్ ఎన్నికలలో పెక్కు రాష్ట్రాలలో కాంగ్రెసు పరాజయానికి కారణం కాంగ్రెసు వాదులకు ప్రజలతో సంబంధాలు లోపించడమేనని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప పేర్కొన్నారు.

ఇక్కడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, శ్రీ నిజలింగప్ప కాంగ్రెసు తన 21 సంవత్సరాల పాలనా కాలంలో దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరిపి నప్పటికీ సామాన్య ప్రజలతో సంబంధాలు నెలకొల్పుకొనడంలో అది విఫలమైనదని చెప్పారు.

మద్రాసు రాష్ట్రాన్ని ఉదహరిస్తూ, కాంగ్రెసు అధ్యక్షుడు గత జనరల్ ఎన్నికం వరకు ఇన్నేళ్ళుగా కాంగ్రెసుపార్టీ ఉత్తమ పరిపాలనను నిర్వహించినప్పటికీ. సంప్రదాయంగాని, నాయకత్వంగాని, సరియైనవిధంగాలేని పార్టీ దామిస్థానంలో అధికారంలోకి వచ్చిందని అన్నారు.

కాంగ్రెసు బలాన్ని తిరిగి పటిష్టం చేసుకొనడానికి కాంగ్రెసు కార్యకర్తలకు ఇది పెద్ద సవాల్ అని ఆయన అన్నారు.

పెంకాసీ ఉపఎన్నికలో కాంగ్రెసు ఓటమిని ప్రస్తావించి, ఈ ఓటమికి తాను ఎక్కువ చింతించడం లేదని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

డి. ఎం. కె. మద్రాసు రాష్ట్రానికి మాత్రమే పరిమితమైన పార్టీ అని అంటూ మొత్తం దేశాన్ని దృష్టిలో వుంచుకొని యోచించాలని. దేశ స్వాతంత్ర్యం, సమైక్య సాధన నిర్వహణ విషయం ప్రధానమని ఆయన విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాల స్థాయిలో కొన్ని చిన్న చిన్న పార్టీలు ఏర్పడినప్పటికీ, అఖిల భారత స్థాయిలో ప్రజాస్వామిక విధానం కలకొత్త రాజకీయ పక్షం ఇంతవరకు ఒక్కటి నెలకొనలేదంటూ శ్రీ నిజలింగప్ప విచారం వ్యక్తంచేశారు.

రాష్ట్రంలో తీవ్ర సంక్షోభంలోవున్న జాతి పరిక్షేమను కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని దృఢ చర్యలు గైకొనాలని కాంగ్రెసు అధ్యక్షుడు వక్కాణించారు.

తమిళనాడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ పెంకాసీ ఓటమికి అధైర్యపడక రెట్టించిన ఉత్సాహంతో ప్రజలతో కలిసి పనిచేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు.

వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం

రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ తీర్మానం

గంగానగర్, జులై 5—వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధచూపించాలని నిన్న ఇక్కడ ముగిసిన రాజస్థాన్ ప్రదేశ్ కాంగ్రెస్ సమావేశం విజ్ఞప్తి జేసింది.

రెండు రోజులపాటు జరిగినతమ సమావేశం ఆమోదించిన తీర్మానంలో వ్యవసాయం, ఇరిగేషన్, గ్రామీణప్రాంతాల విద్యుద్దీకరణ, మంచినీటి సరఫరా, "భాగ్యవంతులు మరింత భాగ్యవంతులు" కాకుండా అరికట్టే విషయాలకు ప్రాధాన్యత ఇవ్వాలనికోరారు.

"వెనుకబడిన రాష్ట్రాలు మరింత వెనుకబడ్డాయని తృతీయ ప్రణాళికాభివృద్ధి సమీక్ష వెల్లడించిందని ఆ తీర్మానంలో తెలియజేశారు.

ఈ అసమాన అభివృద్ధికి అభివృద్ధి చెందిన రాష్ట్రాలకు కేంద్రం ప్రత్యక్షంగా ఇచ్చిన సహాయమే కారణమని కూడా ఆ తీర్మానంలో ఆరోపించారు.

రాష్ట్రపతితో శ్రీ పూనచా రష్యా పర్యటన

రైలు వాగెన్ల ఒప్పందం ఫైసలు చేయగలరట

న్యూఢిల్లీ, జులై 5— రైల్వేల మంత్రి శ్రీ ఎమ్. సి. పూనచా రాష్ట్రపతి డాక్టర్ జాకిర్ హుసేన్‌తో కలసి రష్యా పర్యటిస్తారు. పర్యటనలో రాష్ట్రపతికి శ్రీపూనచా గౌరవ సహాయక మంత్రిగా వుంటారు.

రష్యాలో వుండగా శ్రీపూనచా ఇండియా సప్లయి చేస్తానన్న రైలు వాగెన్ల ఒప్పందాన్ని ఫైసలు చేస్తారు.

సోవియెట్ రైల్వేల పరిశ్రమల మంత్రితో చర్చలు జరుపుతారు.

విదేశీ సహకార ప్రతిపాదనలు

కేంద్ర మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ వివరణ

న్యూఢిల్లీ. జులై 5— విదేశీ సహకారానికి సంబంధించిన ప్రతిపాదనలన్నీ మూడు మాసాల కాలంలో పరిష్కరించబడవచ్చు.

భారత పెట్టుబడి కేంద్రం అధ్యక్షులు శ్రీ జి. ఎల్. మెహతాలో జరిపిన చర్చల సందర్భంలో కేంద్ర పారిశ్రామికాభివృద్ధి, కంపెనీల వ్యవహారాల శాఖల మంత్రి శ్రీఫక్రుద్దీన్ ఆలీఅహమ్మద్ పైవియయాన్ని వెల్లడించారు.

దేశంలోకి విదేశీ పెట్టుబడి ఎక్కువగా రాబట్టడానికి తీసుకొనదగు చర్యల గురించి కూడా ఆయనతో మంత్రి చర్చించారు.

విదేశీ సహకారానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిష్కరించడానికి త్వరలో అధికారిని ప్రభుత్వం నియమిస్తుందని శ్రీ అహమ్మద్ తెలియజేశారు.

ఏ ఏ రంగాలలో విదేశీపెట్టుబడి తప్పక ఉండాలో, ఏ ఏ రంగాలలో ఎక్కువ షేర్లు ఉండవచ్చో తెలియజేసే రెండు జాబితాలను త్వరలోనే తమ మంత్రిత్వశాఖ తయారు చేస్తుందన్నారు.

అస్సాంలో రెండు రోజుల పాటు ప్రధాని పర్యటన

ఎనిమిదవ తేదీన ప్రారంభం

షిల్లాంగ్. జులై 5— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఈ నెల ఎనిమిదవ తేదీ నుంచి అస్సాంలో రెండు రోజుల పాటు పర్యటిస్తారని మొన్న ఇక్కడ అధికారిత్యా ప్రకటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎనిమిదవ తేదీ ఉదయం విమానంలో గౌహతి వస్తారు. కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్, ఇరిగేషన్ మంత్రి డాక్టర్ టి. ఎల్. రావులు కూడా ప్రధాని వెంట వస్తారు.

ఎగువ అస్సాంలో వరదకు గురయిన ప్రాంతాలను విమానంలో ప్రయాణించి సందర్శించినపిమ్మట అదే రోజు సాయంత్రానికి ప్రధాని గౌహతి తిరిగి వస్తారు.

విపణివీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 5—

వెండి 1 కిలోగ్రామ్	523.00
10 గ్రాములు	5.25

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో	360.00
పాలకొల్లులో	310.00
అమలాపురంలో	275.00

ధాన్యం (కొత్తవి)

అక్కుపట్ల	49.00
నెంబర్లు	—

బియ్యం (కొత్తవి)

అక్కుపట్ల	103.00
నెంబర్లు	115.00

అపరాలు

కందులు	—
మినుములు	105.00
పెసలు	100.00
శనగలు	84.00
వేరుశనగ సూపె	280.40

ఉపగ్రహ నిర్మాణంలో ఇండియా పురోగతి

1969 చివరినాటికి ఇతర దేశాలతో వార్తాప్రసారాలు చేయగలదట

న్యూఢిల్లీ, జులై 5—

ఇండియా ప్రపంచంలోని ఇతర దేశాలతో 1969 సంవత్సరాంతానికి ఉపగ్రహాల ద్వారా వార్తా ప్రసారాలను జరుపుకొనగల స్థితికి చేరుకొంటుంది.

హిందూ మహాసముద్రంలో నెలకొల్పుతున్న ఉపగ్రహ కేంద్రం అప్పటికి పూర్తి కాగలదు. హిందూ మహా సముద్రంలోని ఉపగ్రహ కేంద్రం ద్వారా సమాచారాన్ని పంపుతారు. పూనా సమీపంలో అర్విపద్ద నిర్మిస్తున్న ఉపగ్రహ కేంద్రం వచ్చే సంవత్సరం మధ్యనాటికి పూర్తి కాగలదట. ఈ కేంద్రం ద్వారా సమాచారం స్వీకరిస్తారు.

ఉపగ్రహ వార్తాప్రసార సంస్థ చైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అయిన శ్రీ జేమ్స్ మెక్ కార్మిక్ కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. సి. జెయిన్‌ను కలుసుకొని. ఉపగ్రహ కేంద్రం అభివృద్ధిని గురించి చర్చించారు.

ఇంటర్నేషనల్ టెలికమ్యూనికేషన్స్ సెటలైట్ కన్సోర్టియంకు, కమ్యూనికేషన్స్ సెటలైట్ కార్పొరేషన్ మేనేజర్‌గా వ్యవహరిస్తుంది. ఈ కన్సోర్టియంలో ఇండియా కూడా ఒక సభ్యురాలు.

ప్రపంచ వ్యాప్తంగా నిర్మిస్తున్న ఉపగ్రహ వ్యవస్థకు అయ్యే మొత్తం ఖర్చులో ఇండియా వాటా దాదాపు .5 శాతం.

అసెంబ్లీలో ఘర్షణలు

హైదరాబాద్, జులై 5— మంత్రి శ్రీ తిమ్మారెడ్డి : రిక్రియేషన్ అంటే గామనగలో పెట్టిన చెరకుకాదు. అది ప్రజలకు చేరడానికి అవసరమైన వ్యవధి తీసుకొంటుంది.

శ్రీ చంద్రశేఖర రెడ్డితో హైదరాబాద్ నగరంలో పెట్టబోయే వైనరీలో ఉత్పత్తి అయ్యేది మనం తాగడానికి సరిపోతుందా లేక ఎగుమతి చేయడానికి మిగులుతుందా?

అఖిల పక్ష కొండజాతి నాయకుని దుర్మరణం

షిల్లాంగ్ శివారులోని లోయలో శవాన్ని కనుగొన్న వైనం

షిల్లాంగ్. జులై 5—అఖిలపక్ష కొండజాతి నాయకుల మహాసభ ఖాసీహిల్స్ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ ఆర్చిబాల్డ్ మృతదేహాన్ని షిల్లాంగ్‌శివార్లలో నిన్న ఉదయం రెండు వేల అడుగుల లోతుగల ఒక లోయ అడుగున తుళ్ళిపోయిన స్థితిలో కనుగొన్నారు.

ఆయన మృతికి సంబంధించిన పరిస్థితులను గురించి పోలీసులు తీవ్రంగా దర్యాప్తు జరుపుతున్నారు

ప్రొఫెసర్ ఆర్చిబాల్డ్ నిన్న జరుగబోయిన పార్టీ సమావేశం సందర్భంగా మొన్న అవిరామంగా పనిచేసినట్టు చెపుతున్నారు. ఆయన వయస్సు 34 సంవత్సరాలు.

పాక్ సరిహద్దు రాష్ట్రంలో సంఘర్షణలు

వివిధ తెగలమధ్య పోరాటంలో విశేష రక్తపాతం

న్యూఢిల్లీ. జులై 5— పదివేల మంది వజీరే తెగవారు ఇటీవల బెలూచీ తెగవారిలో సంఘర్షణ పడినట్టు తెలుస్తున్నది.

ఈ విషయం పశ్చిమ పాకిస్తాన్ అసెంబ్లీలో ప్రతిపక్షనాయకుడు హంజా వెల్లడించారు.

పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతంలోని రాండజాల వారి పరిస్థితిని గురించి ఆయన వివరిస్తూ ప్రభుత్వం తెలిపిన సమాచారం సరైనది కాదని అన్నారు.

సరిహద్దు రాష్ట్రంలోని తెగల మధ్య జరిగిన సంఘర్షణలో విశేష రక్తపాతం జరిగినట్టు ఆయన ఆరోపించారు.

పాకిస్తాన్‌లో సంస్థానాధీశులు ఇంకా కొనసాగడాన్ని ఆయన సమర్థించారు. ఇండియాలో సంస్థానాలను సర్దార్ పటేల్ రద్దుచేశారని అన్నారు.

ఇండియా చేసిన ప్రతిపనిలోను తప్పు పట్టకొనడం పాకిస్తాన్‌కు పరిపాటి అవుతున్నది. అయితే ఇస్లామిక్ దేశంలో "రాజులు" అని పిలుచుకొనేవారు ఇంకా అధికారంలోనే వున్నారు అని అన్నారు.

దక్షిణాది రాష్ట్రాలలో హిందీ ప్రచార కృషి

కేంద్ర విశ్వవిద్యాలయం స్థాపించాలని

విద్యాశాఖ కార్యకారిణి సమితి సూచన

న్యూఢిల్లీ, జులై 5—

దక్షిణాదిలో హిందీ బోధనా భాషగా గల కేంద్ర విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పడానికి విద్యా మంత్రిత్వ శాఖ తగు చర్యలు వెంటనే గైకొనాలని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలోని హిందీ శిక్షణా సమితికి చెందిన కార్యకారిణి ఉపసమితి సిఫారసు చేసింది.

ఈ సమితి విద్యా మంత్రిత్వ శాఖలో స్టేట్ మంత్రి ప్రొఫెసర్ షేర్‌సింగ్ అధ్యక్షతన నిన్న ఉదయం సమావేశమైంది.

హిందీ మీడియం కాలేజీలకు అనుబంధాన్ని మంజూరు చేయడానికి సంబంధంగా వుండే ప్రతి హిందీయేతర రాష్ట్రంలోను కనీసం ఒక యూనివర్సిటీ వుండాలని కూడా ఉప సమితి అభిప్రాయపడింది.

హిందీ అభివృద్ధికి, ప్రచారానికి సంబంధించిన మంత్రిత్వశాఖ వివిధ కార్యక్రమాల కార్యసరళిని సమీక్షిస్తూ, ఉపసమితి కేంద్ర సహాయం పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు చేపట్టిన పథకాలు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వుండాలని సూచించారు.

హిందీయేతర రాష్ట్రాలలో హిందీ ప్రచారానికి, అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థల సహాయ, సహకారాలు అవసరమని ఉప సమితి అభిప్రాయం వెల్లడించింది.

ఈ దృష్ట్యా, ఈ సంస్థలకు కేంద్ర ధన సహాయం పుండాలని అభిప్రాయపడింది.

శ్రీయుతులు రామ్ ఖారీ సింహ్ దినకర్, గంగా శరణ్ సిన్హా (ఎం.పి), రఘువీర్ సింగ్ శాస్త్రి (ఎం. పి.) సారంగపాణి (దక్షిణ భారత హిందీ ప్రచారసభ) ప్రభృతులు ఈ సమావేశానికి హాజరైన వారిలో వున్నారు.

క్షుద్బాధితుల పదఘట్టనకు ఇద్దరు పిల్లలు మృతి

బయాఫ్రాలో

లాగోస్, జులై 5— నైజీరియాలోని ఆగ్నేయ రాష్ట్రమైన బయాఫ్రాలో ఇటీవల క్షుద్బాధపీడితులైన కాందిశీకులు ఆహారం కొనం ఐకల్ ఎన్‌సెనెలోని సహాయక కేంద్రంపై ఒక్కుమ్మడిగా కలిసిపడడంతో, వారి పదఘట్టనకు ఇద్దరు పిల్లలు మరణించినట్టు అంతర్జాతీయ సహాయక సంస్థల సమావేశంలో తెలియవచ్చింది

రెండువందలమంది ఖైదీలకు మాత్రమే సరిపడే జైలులో 15 వందలమంది ఆకలిగొన్న పాటలను ఒంటే చేసినట్టు అంతర్జాతీయ రెడ్‌క్రాస్ బృందానికి తెలిసింది. వీరికి రోజుకు చారెడంతండా రెండు సార్లు భోజనం అభిస్తున్నది.

మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాల పిల్లలను చారెడాలని ఇరుకు గదులలో నిర్బంధించారు. ఇద్దరు పిల్లలు ఆకలితో మరణించారు. జైళ్ళ బయట పెద వాళ్ళ మృత దేహాలు పడివున్నాయి.

జూరిక్ బిజినెస్ స్కూల్‌కు చెందిన పద్నాలుగు మంది విద్యార్థులు నిరశన వ్రతం ప్రారంభించి నేటికి అయిదు రోజులైంది. ఇదే చివరిరోజు.

బయాఫ్రా పౌరులను అక్కడనుంచి తరలించాలన్న వారి ఆందోళనకు ప్రజా సహకారం లభించడానికి గాను ఆ విద్యార్థులు నిరశన వ్రతం ప్రారంభించారు.

తమ ఆందోళన రాజకీయ సంబంధమైనది ఏ మాత్రం కాదని అంటూ ఈ విధంగా పేర్కొన్నారు.

"మేము ఏ జాతివిగాని, ప్రభుత్వాన్నిగాని విరసించడంలేదు. కాని ప్రదర్శిస్తున్న ఘాతుకాల పట్ల విరసనను చూపుతున్నాం."

మైసూరు స్టేట్ మంత్రుల వేతనాలకు సంబంధించిన ఆర్డి నెన్సును గవర్నరు జారీచేసినట్టు బెంగుళూరు వార్త

తనబ్యాంకి అక్కౌంటుపై బీహార్ మాజీ ముఖ్యమంత్రి వివరణ

పాట్నా, జులై 5— ఒక దశలో తన బ్యాంకి అక్కౌంటు అయిదు వందల రూపాయిల నుంచి 22 లక్షల రూపాయలకు పెరిగిందని పత్రికలలో వెలువడిన వార్తలను బీహార్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ కృష్ణ వల్లభసాహే ఖండించారు.

మాజీ కాంగ్రెసు మంత్రుల ఆస్తులను గురించి బీహార్ ప్రభుత్వం అయ్యర్ కమిషన్‌కు సహకారం సమర్పించినట్టు వచ్చిన వార్తలపై ఆయన పైవిధంగా వ్యాఖ్యానించారు.

తమ పదవీ విరమణ చేసిననాడు తనకు గల బ్యాంకి అక్కౌంట్లు కాపీని అధికారులు ఇచ్చారని, దానిప్రకారం తనకు అనాటి లజ 80 వేల రూపాయలు నిల్వకలదని. దీనిలో ఇతర సంస్థల తాలూకు సొమ్ము కూడా కలదని, జీతాలు ద్వారా, టి. ఎ. తాను అడా చేసుకున్న సొమ్ము ద్వారా మొత్తం నిల్వ 87,536 రూపాయలని శ్రీ సాహే వివరించారు.

1966 - 67 లో ఆర్. టి. సి. ఆదాయ వ్యయాలు

21 లక్షల 26 వేలు మిగులు

హైదరాబాద్, జులై 5— 1966-67 వ సంవత్సరంలో రోడ్ రవాణా సంస్థ ఆదాయంలో మిగులు 21 లక్షల 26 వేలు రెవిన్యూ ఆదాయం 14 కోట్ల 89 లక్షల తొమ్మిదివేలుకాగా ఖర్చు 14 కోట్ల 67 లక్షల 83 వేలు.

ఈ వివరాలన్నీ 1966-67 వ సంవత్సరం రోడ్‌రవాణా సంస్థ వార్షికపాలనివేదికలో ఉటంకించబడినాయి. ఈనివేదిక ప్రతిని రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ముఖ్యమంత్రికి బదులుగా నిన్న శాసనసభకు సమర్పించారు.

వర్గీకృత ప్రకటనలు

సహకార పద్ధతిపై ట్రాన్సిస్టరు

రు. 20 లో 3 బ్యాండ్లు, అల్ వరల్డు పోర్టబుల్ ట్రాన్సిస్టరు రు. 330 విలువైనది సహకార పద్ధతిపై పొందండి. *Apply :*

*CEY

ఉత్తములైన విద్యార్థులకు రొటేరియన్ల బహుమతులు

గూడూరు రోటరీ క్లబ్బు అదర్శ సేవలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జులై 5— స్థానిక రోటరీ క్లబ్బు సమావేశం కాస్మపాలిటన్ క్లబ్బు భవనంలో మొన్న జరిగింది. ఈ కింది నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు : శ్రీ అల్లూరు అదిశేషారెడ్డి, ఉపాధ్యక్షులు : శ్రీ నెలబరి సుబ్బారెడ్డి, కార్యదర్శి : శ్రీ జి. డి. రెడ్డి, సంయుక్త కార్యదర్శి : శ్రీ బి. వి. జి. రెడ్డి, కోశాధికారి : శ్రీ పి. వి. సుబ్బారెడ్డి. డైరెక్టర్లు : శ్రీయుతులు డాక్టరు కె. సీతారామయ్య, సి. రామకృష్ణ. పి. ముద్దుకృష్ణయ్య. కె. జి. కె. రెడ్డి, ఇ. ఎస్. రెడ్డి.

ముఖ్య అతిథి, పార్లమెంటు సభ్యులు శ్రీమద్ది సుదర్శనం గూడూరు రోటరీక్లబ్బు గణనీయమైన సేవలను ప్రశంసించారు.

రోటరీ ఉచిత రాత్రి వైద్యశాలలో డాక్టరు సుంకర రామచంద్రరావు సేవలను ఆయన కొనియాడారు.

విద్యార్థి దశనుంచి సత్శీలవంతులుగా తయారుచేస్తే భావి పౌరులుగా శీలవంతులవుతారని.ఇది ఇంటర్-అష్ట క్లబ్బులద్వారా పాఠశాలలలో ప్రవేశించవలెనని శ్రీ సుదర్శనం వక్కాణించారు.

కొత్త అధ్యక్షులు శ్రీ అల్లూరు అదిశేషారెడ్డి సత్శీలత, నిజాయితీల అవశ్యకత గురించి ఉపన్యసిస్తూ, చెన్నూరులోని హైస్కూలు ఎస్.ఎస్.ఎల్.సి. క్లాసులో శీలవంతుడు, నిజాయితీవరుడు, చురుకైన విద్యార్థికి తాము బహుమతిని ఇవ్వగలమని ప్రకటించారు.

రొటేరియన్ రేచాల లక్ష్మీనరసారెడ్డి ఇటీవల పబ్లిక్ పరీక్షలలో హెచ్చు మార్కులు పొందిన ఈ కింది వారికి రోటరీ సభ్యులు బంగారు పతకాలను బహూకరించారు:

శ్రీ ఎస్. సూర్యప్రకాశంరెడ్డికి శ్రీ కె. ఎస్. రెడ్డి పతకం. శ్రీ వి. ప్రభాకరరావుకు శ్రీ పి. వి. రాఘవయ్య పతకం.

కుమారి మారంరెడ్డి నీరజకు శ్రీ డి. భాస్కరరెడ్డి పతకం. శ్రీ కె. అంబాళం కరకు శ్రీ పి. వి. రాఘవయ్య పతకం.

డాక్టరు సుంకర రామచంద్రరావుపై "బెస్టు అచీవెమెన్సు సిల్వర్ షీల్డు"ను శ్రీ ఆర్. ఎల్. రెడ్డి ఇచ్చారు.

రోటరీ నైట్ క్లినిక్‌లో చేసిన సేవలకు చిహ్నంగా శ్రీ వి. ఎల్. నరసింహం, శ్రీ కె. సుబ్రహ్మణ్యం గార్లకు రెండు వెండి కప్పులను బహూకరించారు.

డాక్టరు బి. కృష్ణస్వామి, శ్రీయుతులు వి. రాఘవయ్య, కె. ఎం. కె. రెడ్డి, జె. వి. రెడ్డి గూడూరు రోటరీ క్లబ్బు గణనీయమైన అభివృద్ధి కార్యకలాపాలను. డాక్టరు సుంకర రామచంద్రరావు సేవలను కొనియాడారు.

పెరవలిలో వనమహోత్సవం

తణుకు, జులై 5— పెరవలి పంచాయతీ సమితి ఆఫీసు ఆవరణలో 19 వ వనమహోత్సవం సందర్భంగా అధ్యక్షులు శ్రీ నిడదవోలు మృత్యుంజయరావు మొన్న కొబ్బరి మొక్కలను నాటారు, పెరవలి పంచాయతీ సర్పంచ్ శ్రీ యద్దన వెంకటస్వామి, కాకరపర్రు సర్పంచ్ శ్రీ కావక పల్లయ్య, పెరవలి వి. డి. ఓ. శ్రీ వై. వ్యాసకుమార్. ఇతర సమితి విస్తరణాధికారులు కూడా మొక్కలను నాటారు. మొక్కల రక్షణ భారాన్ని వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జి. హెచ్. ప్రసాద్ వహించారు. వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ సి.వి. నారాయణమూర్తి వనమహోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

నేలకొండపల్లిలో జరిగిన పాలేరు ప్రాజెక్టు కర్షక సమ్మేళనాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి డాక్టర్ కె. ఎల్. రావు, రాష్ట్రమంత్రి శ్రీ సిద్దారెడ్డిని కూడా వేదికపై చూడవచ్చు

కోదాడు కాలేజీలో తరగతులు

20 వ తేదీనుంచి ప్రారంభించనున్నట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

జగ్గయ్యపేట, జులై 5— ఇక్కడకు సమీపాన గల నల్లగొండజిల్లా కోదాడులో కాలేజీస్థాపనార్థం స్థానిక పనరులను పరిశీలించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయ కమిషన్ 13వ తేదీన ఇక్కడకు రానున్నది.

వివేకానంద విద్యాసమితివారు ఆ కాలేజీ కోసం ఇప్పటికి రు 130 వేల నిధులను చేకూర్చారు.

విద్యార్థులనుంచి ప్రవేశంకొరకు వినతి పత్రాలను కూడ సేకరిస్తున్నారు.

కోదాడు కాలేజీ స్థాపనార్థం గ్రామపంచాయతీ నిధులనుంచి 50 వేల రూపాయల విరాళం ఇవ్వడానికి పంచాయతీ తీర్మానం మేరకు జిల్లా కలెక్టరు అనుమతించినట్టు, పరిషత్తు ఉన్నత పాఠశాల భవనంలో తరగతులను ప్రారంభించడానికి నల్లగొండ జిల్లా పరిషత్తు అనుమతించినట్టు విద్యా సమితి సహకార్యదర్శి శ్రీ పుల్లంరాజు తెలియజేశారు.

ఈ నెల పదవ తేదీలోగా సుమారు రెండు లక్షల నిధిని సేకరించి, 20 వ తేదీ నుంచి తరగతులను ప్రారంభించడానికి వివేకానంద విద్యా సమితి కార్యకర్తలు అవిరళ కృషి సల్పుతున్నారు.

చెన్నూరులో నాటికల పోటీలు

ఫలితాల వివరాలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గూడూరు, జులై 5— ఇక్కడకు సమీపాన చెన్నూరులో చక్కర్తి నాటిక పోటీలు గత శని, ఆదివారం జిల్లా పరిషత్తు వున్నత పాఠశాల ఆవరణంలో కోట పంచాయతీ సమితి ప్రెసిడెంటు శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి అధ్యక్షతన జరిగాయి.

సంఘంఅధ్యక్షులు, సర్పంచ్ శ్రీచేపూరు రామరాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీ తాతా చిన్నసుబ్రహ్మణ్యం ఆహ్వానితులకుస్వాగతం పలికారు. సభను శ్రీ ఆర్. హయగ్రీవశర్మ ప్రారంభించారు. సభలో సర్వశ్రీ ఎన్. వి. సుబ్రహ్మణ్యం, ఆర్. శ్రీనివాసరావు. డాక్టరు ఎస్. వి. శంకర్ ఉపన్యసించారు. కార్యదర్శి శ్రీ సి. రామమూర్తి నివేదికను సమర్పించారు.

బహుమతి ప్రదానోత్సవానికి శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టరు కెప్టెన్ ఎస్. రామచంద్రరావు బహుమతి ప్రదానం కావించారు.

ఫలితాలు

ఉత్తమనాటిక: "చీకటిదొంగలు" కాళిదాస కళానికేతన్ గూడూరు ద్వితీయం "ఇదం అహం" రవీంద్ర కళామందిర్ గూడూరు కన్సోలేషన్ ప్రైజ్: "అవశృతి" మిత్రమండలి- కావలి.

ఉత్తమ నటుడు : "అవశృతి" లో రామచంద్రరావు, పాత్రధారి : శ్రీ అర్. పి. సుబ్రహ్మణ్యం, హాస్యనటుడు : "చీకటి దొంగలు" లో డాక్టరు పాత్రధారి శ్రీ ఎ. శ్రీనివాసరావు. నటి : "చీకటి దొంగలు" దుర్గకుమారి, పాత్రధారిణి కుమారి సావిత్రి.

ప్రత్యేక బహుమతులు : "చైతన్య జ్యోతి"లో డాక్టరు శ్రీ ప్రకాశ్ రాయలు, జ్యోతి, కుమారి రేవతి "ఇదం అహం"లో అవధాని. శ్రీ వై. జె. ప్రభాకరరెడ్డి. "చీకటి దొంగలు"లో దాసు - గొప్ప భాష. "ప్రతిష్ఠ"లో శర్మ శ్రీ సి. సుబ్బరాయలు. "నూటపదహార్లు"లో నూటపదహారు శ్రీ కె. రామలింగారెడ్డి సి ఐ, శ్రీ ఎం. వెంకట్రావు

సంయుక్త కార్యదర్శి శ్రీ వి. ప్రభాకరరావు వందన సమర్పణం కావించారు.

న్యాయ నిర్ణేతలుగా శ్రీయుతులు ఆర్. హయగ్రీవశర్మ. సి.వి. శేషయ్య, జి. పెంచలయ్య వ్యవహరించారు.

ఆలేరు హైస్కూలు విద్యా కమిటీ ఎన్నిక

భువనగిరి, జులై 5— ఆలేరులోని జిల్లా పరిషత్తు హైస్కూలు విద్యా కమిటీ సర్వసభ్య సమావేశం ఇటీవల ప్రధానోపాధ్యాయులు శ్రీ జి. నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ కింది వారితో నూతన కార్యవర్గం ఏర్పడినది :

అధ్యక్షులు : శ్రీ జుకంటి రామస్వామి ఉపాధ్యక్షులు : వై. స్వామి, సభ్యులు : శ్రీయుతులు ఒంగ్రు నరసింహులు, జి. రాఘవేంద్రం, ఎం. యాదగిరి. ఎం. రామస్వామి. సీస బాలరాజు, పి. పాపయ్య. కొత్త సత్యయ్య, బి. నరసింగరావు, చుర్లం పీరభద్రయ్య.

కార్యదర్శిగా ప్రధానోపాధ్యాయులు వుంటారు.

రెండు ప్రభుత్వ బస్సులు డీకొన్న ప్రమాదంలో ఒక ప్రయాణీకుడు మరణించినట్టు కలకత్తా వార్త.

బందరు-విజయవాడకు టెలిప్రింటర్ సర్వీసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, జులై 5— బందరు - విజయవాడ మధ్య టెలిగ్రాములను పంపడానికి టెలిప్రింటరును మొన్నటి నుంచి ప్రవేశపెట్టారు.

శ్రీ జి. బి. ఎస్, శర్మ అపరేటరుగా వ్యవహరిస్తున్నారు.

జిల్లా ముఖ్య కేంద్రం అవడంవల్ల, జిల్లా కేంద్ర కార్యాలయాలు, ఎల్. ఐ. సి. డివిజనల్ కార్యాలయాలు, ప్రయివేటు సంస్థలు, వాణిజ్య సంస్థలు పుండడంవల్ల టెలిగ్రాముల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్న ఈ తరుణంలో టెలిగ్రాములు వెంట వెంటనే వెళ్ళడానికి, రావడానికి ఈ టెలిప్రింటరు సర్వీసు అధిక ప్రయోజనదాయకం కాగలదని ప్రజలు సంతోషిస్తున్నారు.

లయన్స్ క్లబ్బు కార్యవర్గం ప్రమాణ స్వీకారం

బందరు, జులై 5—స్థానిక లయన్స్ క్లబ్బు నూతనకార్యవర్గం సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం లయన్స్‌క్లబ్బు గోల్డెన్‌జుబ్లీ హాలులో క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ కమ్మిల లక్ష్మణరావు అధ్యక్షతన మొన్న జరిగినది.

డిస్ట్రిక్టు క్యాబినెట్ సెక్రటరి శ్రీ కె ఆర్. సుందర రాజన్ ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గం బాధ్యతలను వివరించి, ప్రమాణ స్వీకారం చేయించారు.

శ్రీ సుందర రాజన్‌ను డిప్యూటీ గవర్నరు డాక్టరు దాసిపర్తి సుబ్బారావు పరిచయం కావించారు. కార్యదర్శి శ్రీ చిత్తర్వు సూర్యనారాయణరావు వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీ మల్లాది సూరిశాస్త్రి నూతన అధ్యక్షులు, శ్రీ కూరాళ్ళ రామచంద్రరావు కార్యదర్శిగా కార్యక్రమాలకు రూపొందించి, నిర్వహించారు.

బంగారు పతకాలు

సంక్షిప్త పాఠశాలకు నూతన భవనం

హుజూరునగరులో ప్రారంభోత్సవం

హుజూరునగరు, జులై 5— ఇక్కడ మహిళా సేవాసదన్ నిర్వహిస్తున్న మహిళా సంక్షిప్త పాఠశాల నూతన భవనానికి పార్లమెంటు సభ్యులు శ్రీ జి.ఎస్. రెడ్డి మొన్న ప్రారంభోత్సవం కావించారు. స్థానిక అధ్వకేటు శ్రీ గాయం సీతారాం రెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

కోదాడు పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. జితేంద్రరెడ్డి పాఠశాల స్థాపనకు మహిళా సేవాసదన్ అధ్యక్షురాలు శ్రీమతి జి. తిరోజమ్మ సల్పిన కృషిని కొనియాడారు. శ్రీమతి తిరోజమ్మ అతిథులను ఆహ్వానించారు.

నల్లగొండ జిల్లా లోకల్ బైబ్రరీ అథారిటీ చైర్మన్ శ్రీ గుడిగుంట్ల అప్పయ్య, ప్రాథమిక భూమి తనఖా బ్యాంకి ఉపాధ్యక్షులు శ్రీ కొత్తా వెంకటేశ్వర్లు,మహిళా సేవాసదన్ కార్యదర్శి శ్రీ వంకాయల వీరయ్య, స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ శేషగిరిరావు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి. పాపయ్యశాస్త్రి సభలో ఉపన్యసించారు.

మహిళా సేవా సదన్ కార్యదర్శి శ్రీఆర్. వి. నారాయణరెడ్డి కృతజ్ఞతలను తెలిపారు.

విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

విజయవాడలో వర్షాలు

నాలుగు రోజుల్లో ఎనిమిది దుక్కుల వర్షం పడిన వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, జులై 5— ఈ నెల ఒకటవ తేదీనుంచి ఇక్కడ వర్షాలు కురవడం ప్రారంభమయాయి.

మొన్నటి ఉదయంవరకు ఎనిమిది దుక్కుల(107.9మిల్లీమీటర్లు) వర్షంపడినది.

ఈ వర్షం విజయవాడ పట్టణ వాస్తవ్యులకు కొంత చికాకు కలిగించినా, మెట్ట, పల్లపు వ్యవసాయాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

మెట్ట ప్రాంతాలలో కూడా ముమ్మరంగా వర్షం పడడంవల్ల చెరువులు నిండడంతో పాటు గ్రామీణులకు మంచినీటి కొరతకూడా తీరింది.

ఈ వర్షాలు ఇదే విధంగా మరి వారం రోజులపాటు కురిస్తే మెట్ట, మాగాణి ప్రాంతాలలో నాట్లు కార్యక్రమం పూర్తి కాగలదని రైతులు అన్నారు.

ముమ్మిడివరం సమితిలో కొత్తగా మూడు పంచాయతీలు

సర్పంచ్‌ల ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

అమలాపురం, జులై 5— ముమ్మిడివరం పంచాయతీ సమితికి చెందిన శానపల్లిలంక పంచాయతీని మూడు పంచాయతీలుగా విభజించిన కారణంగా ఏర్పడిన కొత్త పంచాయతీలకు ఇటీవల ఎన్నికలను నిర్వహించారు. ఈ కిందివారు ఎన్నికయారు :

శానపల్లిలంక

అధ్యక్షులుగా శ్రీ భీమవరపు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ కడలి సత్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు ప్రకటించారు.

పొట్టిలంక

అధ్యక్షులుగా శ్రీ కోనే వెంకన్న, ఉపాధ్యక్షులుగా శ్రీ పలాది వెంకటస్వామి ఎన్నికయ్యారు.

మూలపొలం

అధ్యక్షులుగా శ్రీ బొబ్బా పట్టాభిరామయ్య, ఉపాధ్యక్షులుగా శ్రీ రాపర్తి పెద అప్పలస్వామి ఎన్నికయారు.

ఈ మూడు పంచాయతీల ఎన్నికలను శ్రీయుతులు వి. అచ్యుతరామయ్య. వి. బలరామదాసు, కె. రాజరత్నం నిర్వహించారు.

పబ్లిక్ సర్వెంట్స్ కన్సూమర్స్ స్టోర్సు

హిందూపురంలో కొత్త పాలకవర్గం ఎన్నిక

హిందూపురం, జులై 5— ఇటీవల స్థానిక పబ్లిక్ సర్వెంట్స్ కమ్యూనిటీహాల్‌లో శ్రీ ఎల్. వి. సుబ్బాశాస్త్రి అధ్యక్షతన పబ్లిక్ సర్వెంట్స్ కన్సూమర్స్ కోఆపరేటివ్ స్టోర్సు సర్వసభ్య సమావేశం జరిగినది.

స్టోర్సుకు కొత్తగా ఈ కింది డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు :

శ్రీయుతులు పి. కృష్ణమూర్తి, టి. వెంకటరాయప్ప, ఎం. మోసస్, డి. గంగప్ప, వి. తిమ్మప్ప, బి. మునెప్ప, టి. వి. సత్యనారాయణశర్మ, జె. శ్రీరాములు, ఎల్. వి. సుబ్బాశాస్త్రి.

ఈ కిందివారిని పాలకవర్గం సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. : అధ్యక్షులు : శ్రీ డి. గంగప్ప. కార్యదర్శి : శ్రీ టి. వెంకటరాయప్ప, సహాయ కార్యదర్శి : వి. కృష్ణమూర్తి.

పల్లెలు:బస్తీలు

గూడూరు : రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ఎన్నికయిన వెంకటగిరి కుమార రాజా శ్రీ వి. వి. వి. ఆర్. కె. యాచేంద్ర హైదరాబాద్ నుంచి మద్రాసు మీదుగా గూడూరుకు మొన్న బాజీపేట ఎక్స్‌ప్రెస్‌లో వచ్చిన సందర్భంగా రైలు స్టేషన్‌లో శ్రీయుతులు సుంకర వీరశేఖర్, పి. రామకృష్ణయ్య, కె. వెంకటశేషయ్య, పి. సిద్ధేశ్వరరావు, షేక్ బాజా హుస్సేన్, బి. నాగేశ్వరరావు, చదలవాడ సీతారామశాస్త్రి, తదితర ప్రముఖులు వివిధ సంస్థల తరపున ఆయనకు స్వాగతం చెప్పారు.

గుంటూరు : జిల్లా జనసంబంధ శాఖాధికారి శ్రీ మహ్మద్ మహ్మద్ అలీ వేటపాలెం పంచాయతీ సమితి జనసంబంధ శాఖ కార్యక్రమాలను ఇటీవల పరిశీలించారు. వేటపాలెం సమితి అధ్యక్షులు శ్రీ రొండా రామస్వామిరెడ్డి, బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ ఎన్. నిహెచ్. రంగారావు తహసిల్దారు శ్రీ మల్లికార్జునరావు ఆయన వెంట వున్నారు.

తాడేపల్లిగూడెం : స్థానిక ఫైన్ ఆర్ట్ సెంటర్ ఆయిదవ కార్యక్రమంగా శ్రీ పసల సూర్య చంద్రరావు నాగరత్నాంబ సౌధం ఆవరణలో ఆది, సోమ వారాలలో తాడేపల్లిగూడెం ఉదయభాను కళానిలయం మద్దాలదేశం "తులసీ జలంధర" నాటకాన్ని ప్రదర్శించారు. నటీనటులు శ్రీమతులు ఆర్. కోటేశ్వరి. లక్ష్మి, సర్వశ్రీ మద్దాల రామారావు. ఆర్. సుబ్బారావు, వి. భద్రరావు దాసరి, కె. బ్రహ్మానందరావు, సి హెచ్. అప్పారావు, కొద్దుర్ల కోట సత్యనారాయణ. కె. ఆనందరావు పాల్గొన్నారు.

మార్కాపురం: ఇటీవల ఇక్కడి మున్సిఫ్ మేజస్ట్రేటు కార్యాలయం పార్టీ షెడ్డులో తాలూకా నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం జనాబ్ ఎస్. అబ్దుల్ సత్తార్ అధ్యక్షతన జరిగినది, నూతన సంవత్సరానికి శ్రీయుతులు టి. నాసరయ్య, ఎస్. అబ్దుల్ సత్తార్. షేక్ నాసర్‌సాబ్. ఎస్. పాలంకయ్య సి.హెచ్. రోశయ్య, జి. మహానందరెడ్డి. జి. ఎలీషాను వరుసగా గౌరవ అధ్యక్షులు. అధ్యక్షులు. ఉపాధ్యక్షులు. ఖజానాదారు. కార్యదర్శి, సహాయ కార్యదర్శి. కార్యాలయ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు. మరి పది మందిని కార్యవర్గానికి ఎన్నుకొన్నారు,

గుడివాడ : గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయినిగా పనిచేసి పదవీ విరమణ గావిస్తున్న శ్రీమతి బి. పరంజ్యోతమ్మను ఒకటవ తేదీన జనార్దనపురంలోని సమితి అప్పర్ ప్రయిమరీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానించారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బండి లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు.

కావలి : ఇటీవల ఇక్కడ"ఫిలింఫ్రెండ్స్ యూనియన్" వారు తమ తొలి సమావేశంలో శ్రీయుతులు ఎం. ఖాదర్ హుస్సేన్ అధ్యక్షులు, వి. వీరనారాయణ ఉపాధ్యక్షులు, ఎం. సిరాజ్ సెక్రటరి, ఎం. రాజారావు జైస్-సెక్రటరి, వి. ఎం. ప్రేమానందం ట్రెజరరుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు, కార్యనిర్వాహక సభ్యులు; శ్రీయుతులు ఎస్, కె. సర్దార్, సందాని భాషా జి. వెంకయ్య, జిలాని బాషా, షేక్ కాలేషా.

జీవవాక్యం

వీరేశలింగం స్మృతిపట్ల ప్రభుత్వం ఉదాసీన వైఖరి

"నవయుగ వైతాళికుడు" శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు అనాటి సామాజిక పరిస్థితులమీద ధ్వజమెత్తి, సమాజంలో జరుగుతున్న అక్రమాలను, అవినీతిని రూపుమాపడానికి ఎంతగానో కృషి చేశారు, తెలుగు పదుచులు అనుభవిస్తున్న వైధవ్యాన్ని అంతమొందించి, వారిలో లీడుందనాల ప్రతుకుపట్ల ఆశాజ్యోతులను చెలిగించారు. సాంఘిక న్యాయంకోసం అనేక కష్టనష్టాలను అనుభవించారు. అంధ్రుల పునర్వికాసానికి ఎంతో పాటుపడినారు.

నవ్యాంధ్ర నిర్మాతగా, సాంఘిక సంస్కర్తగా ఆయన చేసిన బహుముఖ కృషి భారత చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖింపవలసి వున్నది.

అటువంటి చరిత్ర గలిగిన మహనీయుని దివ్యస్మృతికి ఆంధ్రప్రదేశ్‌లో రాజమండ్రి మినహా సరయిన చిహ్నం లేకపోవడం శోచనీయం.

ఆయన పట్ల ఇంత అలసత్వం, ఇంత అనాదరణకు కారణం తోచదు.

గత కొన్ని సంవత్సరాలనుంచి శ్రీ వీరేశలింగం స్మృతి చిహ్నాలను ఏర్పాటుచేయవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నప్పటికీ ఈనాటివరకు శ్రద్ధవహించకపోవడం చాలా విచారకరం.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలవారు శ్రద్ధ వహించి వెంటనే శ్రీ వీరేశలింగం జయంతి వర్ధంతి పర్వదినంగా ప్రకటించాలి.

శ్రీ వీరేశలింగం రచనలను కేంద్ర సాహిత్య అకాడమీచే భారతీయ భాషలలో ప్రచురింప చేయాలి.

వచ్చే ఏప్రిల్‌లో జరుగనున్న శ్రీ వీరేశలింగం జయంతి నాటికి తపాలా బిళ్ళను విడుదలచేయాలి, శ్రీ వీరేశలింగం కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్‌లో నెలకొల్పాలి.

శ్రీ వీరేశలింగం జీవితం గురించి ఫిల్ము డివిజన్‌శాఖవారు నిర్మించిన డాక్యుమెంటరీని వెంటనే విడుదల చేయాలి.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థి యువజన, ప్రజా సంస్థలు ఆందోళన చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకరావలసిందిగా విజ్ఞప్తిచేస్తున్నాను.ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఈ విషయంలో శ్రద్ధ వహించి, శ్రీ వీరేశలింగం పంతులు స్మృతిగా సరయిన చిహ్నాలు ఏర్పాటుకు దోహదం చేస్తారని విశ్వసిస్తున్నాను.

కొట్టాపు లక్ష్మణస్వామి,
ప్రధాన కార్యదర్శి. శ్రీ వీరేశలింగం విజ్ఞాన గ్రంథాలయం, రాజమండ్రి-2.

నాటు పొగాకు విడుదల సమస్య

1967లో నాటుపొగాకు వండించినరైతులు సరకు విడుదలకాకపోవడంచేత బాధలకు గురయ్యారు. బి. ఎల్. టి. డి. కంపెనీవారు రైతులు వండించిన సరకులు కొంత భాగమేకొని, కంపెనీలను మూసివేసినందున ఇతర కంపెనీలు కొనుగోలు చేయనందున, అమిత పెట్టుబడులుపెట్టి సరకు విడుదల కాక రైతులునానాఇబ్బందులను గురయ్యారు.

అప్పుడు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి కృషి భరితంగా కేంద్ర ప్రభుత్వం కచ్చి రైతుల దగ్గర నిల్వవున్న సరకును విడుదల చేయించే నిమిత్తం అయిదు లక్షల రూపాయలను కాంట్రాక్టు జేసి నేషనల్ అగ్రికల్చరల్ మార్కెటింగ్ ఫెడరేషన్ ద్వారా రైతులకు అప్పాయ్యు ఇప్పించడానందుకు ప్రభుత్వవారిని రైతుల తరపున శ్లాఘిస్తున్నాము.

అయితే, ఈ దేశం మూడా రైతులు అదే ఇబ్బందిని ఎదుర్కొనవలసి వస్తున్నది. ఒక్క బి. ఎల్. టి. డి. కంపెనీవారు మాత్రం కొంత సరకును కొని కంపెనీలను మూసివేశారు. రైతుల దగ్గర సరకు మిగిలి వున్నది.

కు సంవత్సరం వేసేపంటలను రైతులు వండించుకోవడానికి వీలులేకపోయినది. ఒక్క పొగాకు పంట మాత్రం పండితే, అది విడుదల కాక మిగిలిపోయినది. అందువల్ల, వచ్చే సంవత్సరానికి పెట్టుబడులు లేక ఇబ్బందిపడుతున్నారు.

1967 పంట బాకరు నాటుపొగాకును అప్పాయ్యు మీద విడుదల చేయించే నిమిత్తం ప్రభుత్వంవారు కాంట్రాక్ట్ చేసిన అయిదు లక్షల రూపాయలలో కొంత భాగం మిగులుతుంది కనుక, ఆ మిగిలిన ధనాన్ని 1968 పంటను విడుదల చేయించే నిమిత్తం ఉపయోగింపవలసిని ఫెడరేషన్‌వారికి అప్పగించి, రైతులు సహకరింపవలసిని కేంద్ర ప్రభుత్వంవారిని కోరుతున్నాను.

రైతులు కూడా ఇకముందు తగుమాత్రం భూమిలోనే పొగాకును వండించి, ఉత్పత్తికి తగిన ప్రణాళికాన్ని పొంద చూడవలసిని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆరె వీరారెడ్డి
మాజీ అధ్యక్షుడు, గుంటూరు మార్కెట్టు కమిటీ

ఆకాశవాణి

ఆదివారం జులై 7

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, శుభోదయం 6.10 భక్తిరంజని, 6.40అంగ్లంలోవార్తలు 6.45 సూక్తిముక్తావళి, 6.50 పొంబంసులు 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 8.00 అంగ్లములో వార్తలు, 8.30 బొమ్మరిల్లు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమము, 1.00 రంగవల్లి, 1.30అంగ్లములో వార్తలు,1.50 తెలుగులోవార్తలు, సా॥ 3.00 అమాకుడు సంక్షిప్త శబ్దచిత్రం, 5.55 స్థానిక ప్రకటనలు, 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.15 శాలివాహన, 6.45 తెలుగుబాట, 7.00 తెలుగులోవార్తలు, 7.15 పంటసీమలు, 7.45 సరసవినోదిని — సమస్యాపూరణం, 8.00 చిత్రతరంగిణి—పిల్మ్‌సంగీతం, 8.15సాధించవలసినజయాలు 8 25 విరామ సంగీతం, 9.00 అంగ్లములో వార్తలు, 9.15 ఢిల్లీనుంచి రిలే, 10.00 వేణువు, 10.30 అంగ్లంలో వార్తలు, 10.35 జనగణమన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్—ఎ

405.4 మీ (7.40 కిలోసై)

ఉ॥ 6.30 వందేమాతరం, మంగళధ్వని 6.40 అంగ్లంలో వార్తలు. 6.45 భక్తి రంజని, 7.00 తెలుగులో వార్తలు, 7.15 సంగీత శిక్షణ, 7.30 అమరవాణి, 7.45 సుతిమాల, 7.55 సూక్తి ముక్తావళి, 8.00 అంగ్లంలో వార్తలు, మ॥ 12.30 కార్మికుల కార్యక్రమం, 1.00 రంగవల్లి, 1.30 అంగ్రములో వార్తలు. 1.40 చిత్రసీమ, 1.50 తెలుగులో వార్తలు. 2.00 చిత్రసీమ, 2.15బాలవినోదం, 3.00అమాకుడు-సంక్షిప్త శబ్దచిత్రం, సా॥5.55స్థానికప్రకటనలు,6.00 అంగ్లంలో వార్తలు, 6.05 ప్రాంతీయ వార్తలు, 6.25 ముఖ్యప్రకటనలు, విరామ సంగీతం, 6.30 వ్యావసాయిక విషయాలు, 7.00 తెలుగులో వార్తలు, 7.15 వెలుగు బాట, 7.30 చిత్రసీమ, 7.45 ప్రసంగం, 7.55 విరామ సంగీతం, 8.15 ఈ మాసపు పాట, 8.20 నగరవాణి, 8.30 చిత్రసీమ, 9.00 అంగ్లంలో వార్తలు, 9.15 ఢిల్లీ నుంచి రిలే, 10.30 అంగ్లంలో వార్తలు, 10.40 వాతావరణ సూచన ప్రసారసమాప్తి

హైదరాబాద్—బి

238 మీ (10.60 కిలోసై)

మ॥ 2.00 చిత్రపట్టీ, 2.10 ఉర్దూలో వార్తలు, 2.20 సుగంసంగీత్, 2.30 బచ్చోంకేలియే, 9.00 చిత్రపట్ చే, 9.15 ఉర్దూలో వార్తలు, 9.30 ఉర్దూలో కార్యక్రమం, 10.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ

406.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం, మంగళగానం, 6.30 నేటి కార్యక్రమ వివరణ, 6.40 అంగ్లంలో వార్తలు, 6.50 వాద్య సంగీతం, 7.30 చిత్రగానం, 9.15 చిత్తర అరంగం, 10.30 మధురగీతం, 10.55 అంగ్లంలో వార్తలు, మ॥ 12.00 గాత్రం, 12.30 సూర్యకాంతి, 1.00 వీణ, 1.30 వాద్యగోష్ఠి, 1.45 చిత్రగానం, 2.30 నాటిక 5.30 మేరిలై, 5.45 వాద్యసంగీతం, 6.00 విరామసంగీతం, 6.15 కార్యక్రమ వివరణ, వాణిజ్యవార్తలు, 6.30 వాద్య సంగీతం, 6.45 చిత్రగానం, 7.30 వ్యవసాయదాదులను, 8.45 రేడియో న్యూస్‌రీల్, 9.00 అంగ్లములో వార్తలు, 11.00 జనగణమన ప్రసార సమాప్తి.

మద్రాసు—బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.57 వందేమాతరం, మంగళధ్వని 7.00 తెలుగులో వార్తలు, 7.30 మద్రాసు ఎ పరె, 8.00 అంగ్లంలో వార్తలు, 8.15 మద్రాస్ ఎ పరె, 8.45 అటవిడుపు, 9.30 కళారంగం, మ॥ 1.30 అంగ్లంలో వార్తలు 1.50 తెలుగులో వార్తలు, 2.00 నాటికలు, సా॥ 6.00 అంగ్లంలో వార్తలు, 6.05 మద్రాసు ఎ పరె, 7.00 తెలుగులోవార్తలు, 7.30 గీతమాలిక, 8.00 మద్రాస్ ఎ పరె, 8.45 ఇతరప్రాంత సంగీతం, 9.00 అంగ

రష్యన్ నాయకులతో నాసర్ చర్చలు

పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారానికి మాస్కోలో కృషి జరిగే సూచన

ఈజిప్ట్ వైఖరిలో మార్పువచ్చినట్టు పరిశీలకుల అంచనా

మాస్కో, జులై 5—

ప్రెసిడెంట్ నాసర్ నిన్న ఇక్కడకు రావడంతోనే పశ్చిమ ఆసియా సంక్షోభంపై సోవియట్ నాయకులతో సంప్రతింపులు ప్రారంభించారు.

ఆక్రమిత అరబ్ ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్‌ను తొలగించడం నాసర్ సంప్రతింపుల ముఖ్య లక్ష్యమని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు. ప్రెసిడెంట్ నాసర్ ఇక్కడకు రావడంతోనే నాసరి క్రెమ్లిన్‌కు వెళ్ళారు. ఇంతకు పూర్వం విమానాశ్రయం వద్ద ప్రెసిడెంట్ నాసర్‌కు అరబ్ విద్యార్థులు, రష్యన్ నాయకులు ఘన స్వాగతం యిచ్చారు.

1965 తరువాత ప్రెసిడెంట్ నాసర్ రష్యా సందర్శించడం ఇదే ప్రథమం.

కడచిన సంవత్సరం జూన్ యుద్ధానంతరం విదేశీ పర్యటన జరపడం కూడా ప్రెసిడెంట్ నాసర్‌కు ఇదే ప్రథమం.

పశ్చిమాసియా సంక్షోభం పరిష్కారంలో కీలకమైన ప్రకటనను కోపెన్ హాగన్‌లో ఈజిప్ట్ విదేశాంగ మంత్రి నిన్న విడుదల చేశారు.

ఇజ్రాయెల్‌ను సర్వనాశనం చేయాలని అరబ్ దేశాలు కోరడం పెద్ద పొరపాటుగా విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ పేర్కొన్నారు.

మహమ్మద్ రియాద్ మాస్కో సంప్రతింపులలో పాల్గొనగలరు.

"వాస్తవ పరిస్థితిని మేము అంగీకరిస్తున్నాము. వాటిలో ఇజ్రాయెల్ ఉనికి ఒకటి. మేము కోరేది శాంతి మాత్రమే" అని రియాద్ ప్రకటించారు. ఈ ప్రకటనకు పరిశీలకులు హెచ్చు ప్రాధాన్యం యిస్తున్నారు.

రియాద్ ప్రకటనతో ఈజిప్ట్ వైఖరి సోవియెట్ దృక్పథానికి అతి చేరువలో వున్నదని కూడా పరిశీలకులు అంటున్నారు.

పశ్చిమ ఆసియా సంక్షోభానికి రాజకీయ పరిష్కారమార్గం అన్వేషించాలని రష్యా కోరుతున్నది.

సోవియెట్ ప్రధాని కోసిగిన్ నేతృత్వంలో ప్రతినిధి వర్గం ఇటీవల జరిపిన సంప్రతింపుల అనంతరం మాస్కోలో ప్రస్తుతం మిత్రులు కూడా వున్నారు.

ప్రెసిడెంట్ నాసర్ సోవియెట్ నాయకులతో చర్చలను జరపడం పరిశీలకులకు ఆసక్తికరంగావుంది.

అయితే పశ్చిమ ఆసియా సంక్షోభం పరిష్కారం కాగలదనే సూచన అతిస్పష్టంగా మాత్రం కానరావడంలేదు.

బందరు రోటరీ క్లబ్ పాలక వర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో వీడ్కోలు సందేశమిస్తున్న అధ్యక్షుడు శ్రీ జి. వి గుప్పయ్యశెట్టిని, కుడి చివర కొత్త అధ్యక్షుడు డాక్టర్ తుర్లపాటి సుబ్రహ్మణ్యేశ్వరరావును చిత్రంలో చూడవచ్చు

గుజరాత్‌లో భారీ వర్షాలు

రైళ్ళ రాకపోకలకు అంతరాయం

బొంబాయి, జులై 5— గుజరాత్‌లో వివిధ ప్రాంతాలలో భారీవర్షం పడినట్టు నేడిక్కడకు వార్తలందినవి.

జునాగఢ్ జిల్లాలో పెక్కు ప్రాంతాలలో భారీ వర్షం పడింది.

కొడినార్ ప్రాచీమధ్య వెరావల్-తలల స్టేషన్‌లమధ్య రైలుమార్గం జలమయమయి నందువలన రైళ్ళరాకపోకలను రద్దుచేశారు.

కొన్ని జిల్లాలలో రోడ్డురవాణాకు కూడ అంతరాయం ఏర్పడింది.

శ్రీ నందా 69 వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, జులై 5— మాజీ కేంద్ర హోం మంత్రి శ్రీ జి. ఎల్. నందాకు ఆయన 69 వ జన్మదినోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రులు, కాంగ్రెసు అగ్రనాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ నందాను నిన్న కలుసుకొన్నవారిలో హర్యానా ముఖ్యమంత్రి, కేంద్రమంత్రులు శ్రీ జగజీవన్‌రామ్, శ్రీ ఎల్. ఎన్. మిశ్రాలు కూడా వున్నారు.

ఆస్ట్రేలియాలో వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు

అమెరికన్ కాన్సులేట్ పై దాడి

మెల్‌బోర్న్, జులై 5—

ఈ నగరంలో మున్నెన్నడు టెలివిజన్ ఎరుగనంత పెద్ద స్థాయిలో నిన్న వియత్నాం యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ఇక్కడ వున్న అమెరికన్ కాన్సులేట్ భవనపు కిటికీలన్నిటిని ప్రదర్శకులు నాశనం చేశారు. నిన్న పంది గాయపడ్డారు. యాభై మందిని అరెస్టు చేశారు.

కాన్సులేట్ భవన ప్రాంగణానికి అవతలున్న పోలీసులతో ప్రదర్శకులు సంఘర్షణలకు దిగారు.

సుమారు రెండువేలమంది నినాదాలు చేస్తూ, నినాదాలు గల పతాకాలను గాలిలో వూపుతూ ప్రదర్శనలు జరిపారు. చాలమంది చేతులలో వియత్నాంగ్ జండాలున్నాయి. మాటో సేటుంగ్ పెట్టుటనే బోలీ వంటివాటిని వీరు దహించారు.

ఒక ప్రదర్శకుడు ఒక పోలీసు హెల్మెట్టు కున్న హోదా గుర్తులను ఊడపెరికాడు. మరొకడు అశ్వారూఢుడైన పోలీసును బలవంతాన తీసుకువచ్చి పోలీసును క్రిందకు పడతోశాడు. ఇంతలో మరొక అశ్వారూఢుడైన పోలీసు వెంటాన్ని ఉపయోగించి సమూహాన్ని తరిమిగొట్టాడు.

నాలుగు పోలీసుకార్ల కిటికీలను ప్రదర్శకులు ధ్వంసం చేశారు.

ఈ ప్రదర్శనలలో పెక్కుమంది విద్యార్థులున్నారు. వీరంతా అరెస్టు చేయబడినట్లయితే వీరిలో పోలీసులు పోలీసుకుమార్లు వచ్చారు.

సిడ్నీలో ఒక విద్యార్థి, ఒక పోలీసు సంఘర్షణలలో గాయపడ్డారు. గొడవ అంతా నిర్వహించే నైతిక శక్తులు ప్రభుత్వేతరంగా ప్రదర్శనలిచ్చిన పంపుమంది ప్రదర్శకులను లిబరల్ పార్టీ ప్రధాన కార్యాలయం నుంచి బయటకు గెంటడానికి పోలీసులు చేసిన ప్రయత్నంవల్ల ప్రారంభమైంది.

స్టాక్‌హోంలో అల్లర్లు

అమెరికన్ మిలిటరీనుంచి తప్పించుకున్న ఎనిమిదిమంది సిపాయిలు నిన్న స్టాక్‌హోంలో అల్లర్లుచేశారు. స్వాతంత్ర్యోద్యమ వీరుడుసందర్శనలో రాయబారి విలియం హీత్ హోదరవ్వగా ప్రదర్శకులు అయనను చూసి వియత్నాం వ్యతిరేక నినాదాలతో హేళన చేశారు.

"నక్షత్ర విలసిత పతాక"అన్న గీతాన్ని ట్యాండుమీద ఆలపిస్తూవుండగా విందులోని వారందరు నిలబడ్డారు. అయితే, పదినిమిషాలు పంది పారిపోయిన సిపాయిలు ఎవరూ గుర్తించకుండా ఈ ఉత్సవాలలోకి వచ్చి ప్రార్థన జరుగుతూవుండగా కూర్చున్నారు.

రాయబారి శ్రీ హీత్ ప్రసంగించడం ప్రారంభించగానే "వియత్నాం నుంచి అమెరికా వైదొలగాలి" అని సిపాయిలు నినాదాలు చేశారు.

పోలీసులు అంగరక్షకులు ప్రదర్శకుల వైపుకు పరుగెత్తారు. సంఘర్షణలు జరిగాయి. ఎనిమిది మంది ప్రదర్శకులు పట్టుబడగా మిగిలినవారు పరారైనారు.

పన్ను చెల్లించి పద్మిని, రాగిణి స్వదేశ పయనం

కౌలాలంపూర్ నుంచి

కౌలాలంపూర్, జులై 5— తాము చెల్లించవలసిన ఎనిమిది వేల మలేషియన్ డాలర్లు ఇన్‌కంటాక్సు శాఖకు చెల్లించిన తరువాత తిరువాన్‌కూర్ నృత్య సోదరీమణులు పద్మిని, రాగిణి నిన్న ఇక్కడ నుంచి స్వదేశం బయలుదేరి వెళ్ళారు.

బాకీ రాబట్టుకోవడం కోసం ఇన్‌కంటాక్సు అధికారులు తీసుకున్న చర్యమూలంగా ఆ ఇద్దరు సోదరీమణులు,వారిబృందం స్వదేశప్రయాణం గతవారంలో ఆగిపోవలసివచ్చింది.

ఇన్‌కంటాక్సు చెల్లించనందుకు ఆ యిద్దరూ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన మలేషియన్లను నిందించారు.

పట్టం ప్రకారం పన్ను చెల్లించవలసిన వారిపై తాము చర్య తీసుకున్నామని స్థానిక రెవిన్యూ శాఖ ప్రతినిధి తెలియజేశారు.

సైహూ పర్యటారోహణ సంస్థలో 1,250 మంది దాదాపరులు పర్యటారోహణలో శిక్షణ గురుపట్టు న్యూఢిల్లీ వార్త

పశ్చిమ ఆసియా సంక్షోభం

లండన్‌లో త్వరలో చర్చలు జరగగలవట

లండన్, జులై 5— అరబ్-ఇజ్రాయెల్ సంక్షోభంపై ప్రధానమైన చర్చలు వచ్చే కొద్ది రోజులలో ఇక్కడ ప్రారంభం కాగలవని అనుకొంటున్నారు.

ఈ చర్చలలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి స్టీవర్టు, జోర్డాన్ విదేశాంగ మంత్రి అబ్దుల్ రీహాయ్, సమితి శాంతిదూత గున్నార్ జారింగ్ పాల్గొనగలరని అనుకుంటున్నారు.

పశ్చిమ ఆసియాలో శాంతిని కాపాడాలని ఈజిప్టు అధ్యక్షుడు విదేశాంగ మంత్రి మహమ్మద్ రియాద్ ఇటీవల కోపెన్ హాగన్‌లో చేసిన ప్రకటనపట్ల బ్రిటిష్ ఉద్యోగులు సంతృప్తి వెలిబుచ్చారు.

భారత దేశంలో వర్ణ వ్యవస్థ

పీకింగ్ రేడియో నిందా ప్రసారం

న్యూఢిల్లీ, జులై 5— భారతీయ కుల వ్యవస్థపై దాడిచేయడంద్వారా భారత దేశాన్ని "అపఖ్యాతి"పాలు చేయడానికి చైనా పూనుకుంది.

పీకింగ్‌రేడియో తన హిందీ ప్రసారంలో శతాబ్దాల తరబడిగా ఉన్న "వర్ణ వ్యవస్థ" (కుల పద్ధతి)పను తొలగిస్తామని భారత ప్రభుత్వం కేవలం "మాటలగారడీ" చేస్తున్నదని ఆరోపించింది. "శ్రామిక ప్రజలను దోచుకోవడానికి ఆ విధానాన్ని నిలబెట్టడానికి, వారి ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి, అభివృద్ధి నిరోధక పాలనను నిలబెట్టడానికి భారత దేశంలోని అధికార పార్టీ ప్రయత్నిస్తున్నదని నిందారోపణను హూదుకున్నది.

(షెడ్యూల్డు కులాల హక్కుల, సౌకర్యాల రక్షణకు భారత దేశం రాజ్యాంగంలోని నిబంధనలు, చట్టాలు, అస్పృశ్యతను నిషేధించడం చైనా దృష్టిలో "వంచన" చేయడం.)

"కులపద్ధతి భారత శ్రామిక ప్రజలకు పెద్ద బంధం. విముక్తికొరకు వారు జరిపే పోరాటంలో భారత ప్రజలు ఈ బంధాన్ని త్రోసివేయడంతోపాటు అభివృద్ధి నిరోధక ప్రభుత్వాన్ని కూడా ఐక్యంగా కూలద్రోస్తారు" అని కూడా ఆ రేడియో ప్రసారం చేసింది.

రష్యాలో సాంస్కృతిక, విద్యారంగాలలో మార్పు

కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ప్రాతికూల్యం

మాస్కో, జులై 5—

సోవియెట్ యూనియన్‌లో విద్య, సాంస్కృతిక రంగాలలో ఇటీవల వ్యక్తమవుతున్న "అనవసర్తి పోకడలను" కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బ్రెజ్నెవ్ నిన్న నిరసించారు.

నేషనల్ లీడర్స్ కాంగ్రెసులో బ్రెజ్నెవ్ ప్రసంగిస్తూ పశ్చిమదేశాలలోని ప్రతికూల పరిస్థితి తీవ్రమైన నాలికిక, ఆర్థిక సంక్షోభంలో వున్నట్టు పేర్కొన్నారు.

కళాకారులను హద్దు స్వేచ్ఛ వుండాలనే వాదాన్ని కమ్యూనిస్టుపార్టీ అధికారి ఖండించారు.

రచయితలు, ఇతర కళాకారులు కమ్యూనిస్టు పార్టీకి నేరచేయాలని ఆయన కోరారు.

"ఈ దేశంలోని పాఠశాలలు రాజకీయాలకు దూరంగా వుండాలవు" అని ఆయన ప్రకటించారు.

పాఠశాలలో యువకులకు కమ్యూనిస్టు సిద్ధాంతాలను బోధించాలని అయనకోరారు.

పశ్చిమ దేశాలలో తీవ్రమైన ఆర్థిక సాంఘిక సంక్షోభం వచ్చింది. యువకులలో అసంతృప్తి ప్రబలిందని ఆయన అన్నారు.

సిద్ధాంత సంబంధమైన "పోరాటం"లో బ్రెజ్నెవ్ ప్రసంగం మరొక రాజీ పరిణామంగా పరిశీలకులు భావిస్తున్నారు.

తూర్పు యూరపియన్ దేశాలలో వస్తున్న మార్పులను నిరసించడానికి రష్యన్ నాయకులలో అట్టి ధోరణి ప్రభావం లేకుండా చేయడానికి "సిద్ధాంత పోరాటం" కొనసాగిస్తున్నారు.

"సోవియెట్ పాఠశాలలో విద్య గరపడమే రాదు చేయవలసింది" అని ఆయన అన్నారు.

"సోవియెట్ పాఠశాలలో కమ్యూనిజం కోసం పోరాడేందుకు సిద్ధాంతాలలోను, రాజకీయంగాను విద్యార్థులను సిద్ధం చేయాలని ఆయన అన్నారు.

"పాఠశాలలు రాజకీయాలకు, పర్గపోరాటానికి అతీతంగా ఎప్పుడు వుండరాదు" అని ఆయన స్పష్టపరిచారు.

సోవియెట్ పాలనలో కమ్యూనిస్టు దృక్పథం తప్పనిసరిగా వుండాలని అన్నారు.

బెల్గాం, బెంగుళూరు డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సు ప్రమాదంలో ముగ్గురు మరణించినట్టు అనుగురు గాయపడినట్టు హుబ్లి వార్త.

విశాఖ, శ్రీకాకుళం జిల్లా గ్రాడ్యుయేట్ వోటర్లకు

విజ్ఞప్తి



ఉత్తర సర్కార్ (విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు) పట్టభద్రుల నియోజకవర్గం నుంచి లెజిస్లేటివ్ కౌన్సిలు ఎన్నికకు నేను అభ్యర్థిగా నిలుస్తున్నాను. మీరు దయచేసి మీ ప్రథమ లేదా ప్రిఫరెన్షియల్ వోటు యిచ్చి నా విజయమును లోప్పపరగలందులకు కోరుతున్నాను. మీ శ్రేయస్సు కొరకు ఎల్లప్పుడు సేవచేయడమే నా కృషిగా వుండగలదు.

మీ విశ్వాసపాత్రుడు,

విజయనగరం, 2—7—1968. } యడ్ల సీతారాం

వానలోకూడా పొడిగా నడవండి

బాటా వాటర్‌ప్రూఫ్ షోళ్లు సున్నగా నిగనిగలాడ్తూ, మృదువైన వైబ్రిలో, కంటికింపైన రంగుల్లో వున్నాయి. వానలోకూడా మీ పాదాలను పొడిగా వుంచుతాయి. ఈ షోళ్ల పైభాగం బాగా సాగుతుంది. త్వరగా అరిగి చిరిగే చోట్ల దృఢంగా చేసారు. పాదాలు తడిసి జలుబు చేయకుండా తోడట్టు ప్రత్యేక లైనింగుంది. మెత్తని గుడ్డ లైనింగు కాబట్టి తొడుక్కుంటే షోళ్లు ఎంతో సదుపాయంగా వుంటాయి. ప్రత్యేక క్రెడ్‌లున్న దృఢమైన సోలు, హీలు గనుక నడుస్తుంటే బాగా పట్టు దొరుకుతుంది. జారదు. వాన, బురద లేక మురికి నీటిని లెక్కచేయవు. గుడ్డతో తుడిచేస్తే మీ షోళ్లు మామూలుగా, శుభ్రంగా వుంటాయి. చిటికెలో బాగా వాటర్‌ప్రూఫ్ షోళ్లను క్రొత్తవాటిలా చేసుకోవచ్చును.

హానోయ్‌కి ఆయుధ సహాయం హెచ్చింపు

సోవియెట్ యూనియన్ ప్రకటన

మాస్కో, జులై 5— ఉత్తర వియత్నాంకు మరింత ఆయుధ, ఆర్థిక సహాయం చేయగలమని వాగ్దానం చేసినట్టు సోవియెట్ యూనియన్ నేడు ప్రకటించింది.

ఉత్తర వియత్నాం ఉప ప్రధాని నాయకత్వాన వచ్చిన ప్రతినిధి వర్గానికి, క్రెమ్లిన్ నాయకుల మధ్య పదిరోజులపాటు సంభాషణలు జరిగిన తర్వాత ఈ ఒప్పందం కుదిరింది.

ప్రస్తుతం ఉత్తర వియత్నాంకు సోవియెట్ యూనియన్ ఏటికి నూరుకోట్ల డాలర్ల మేరకు సహాయం చేస్తున్నది.

ఈ సహాయం మరింత పెరగగలదని టాస్ పేర్కొన్నది. కాని వివరాలు తెలియచేయలేదు.

అంతర్జాతీయ విద్యా మహాసభ

ఉపసంఘం అధ్యక్షుడుగా భారతీయ ప్రతినిధి ఎన్నిక

న్యూఢిల్లీ, జులై 5— నిన్న ఇక్కడ ప్రారంభమైన అంతర్జాతీయ విద్యామహాసభ 31సమావేశానికి చెందిన ఒక ఉప సంఘానికి భారతీయ ప్రతినిధి శ్రీ కృపాల్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. ఈ ఉపసంఘం అంతర్జాతీయ అవగాహన సాధనకై నియమించబడింది. ఈ మహాసభలో 82 దేశాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు.

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswara Rao,